**11 నుంచి 15 వరకు జగన్ యూకే పర్యటన**
మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సీబీఐ కోర్టును అనుమతి కోరారు. జనవరి 11 నుంచి 15 వరకు యూకే పర్యటనకు అనుమతి ఇవ్వాలంటూ జగన్ నేడు సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జగన్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం... కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. సీబీఐ కౌంటర్ తర్వాత వాదనలు వింటామని స్పష్టం చేసింది.


# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు...**
దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్ కు మొగ్గు చూపడంతో మార్కెట్లు నష్టపోయాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 720 పాయింట్లు నష్టపోయి 79,223కు పతనమయింది. నిఫ్టీ 183 పాయింట్లు కోల్పోయి 24,004 వద్ద ముగిసింది.

సూర్యాపేట | శనివారం | 04-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 320 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## చైనా కొత్త వైరస్‌పై స్పందించిన కేంద్ర ప్రభుత్వం

- ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదన్న డీజీహెచ్ఎస్
- డేటా ప్రకారం ఎలాంటి మార్పులు లేవన్న డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి
- శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నియంత్రణకు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



జనవరి03,(నిజం చెపుతాం) చైనాలో వెలుగు చూసిన కొత్త వైరస్‌పై భారత కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య సేవల సంస్థ (డీజీహెచ్ఎస్) స్పందించింది. చైనాలో కొత్త వైరస్ కారణంగా అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులకు వరుస కడుతున్నట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. ఇది ప్రపంచాన్ని మరోసారి ఆందోళనకు గురి చేస్తోంది. చైనా కొత్త వైరస్‌పై డీజీహెచ్ఎస్ స్పందించింది. ప్రస్తుత పరిస్థితి గురించి ఆందోళన అవసరం లేదని తెలిపింది. చైనాలో వెలుగు చూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ వ్యాప్తి పట్ల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ మేరకు డీజీహెచ్ఎస్ ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. శ్వాసకోశ సంబంధిత ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ ఆందోళన కలిగిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని, ఈ వైరస్ సాధారణ జలుబుకు కారణమయ్యే ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని డాక్టర్ అతుల్ తెలిపారు. వృద్ధులు, పిల్లల్లో ఇది ఫ్లూ వంటి లక్షణాలను చూపిస్తుందని తెలిపారు.

# ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయింది...

## ప్రతి నెల వస్తోన్న రాబడి సరిపోవడం లేదు..

- ప్రతి నెలా రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోంది..
- కనీస అవసరాలకే రూ.22,500 కోట్లు కావాలి
- సమస్యల పరిష్కారానికి ధర్నాలే అవసరం లేదు...
- సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదని స్పష్టీకరణ
- రెగ్యులరైజ్ కోసం పట్టుబడితే సమస్య పెరుగుతుంది
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి03,(నిజం చెపుతాం) ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయిందని, ప్రతి నెల వస్తోన్న రాబడి సరిపోవడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిలో మార్పులు తీసుకురావడానికి కాస్త సమయం పడుతుందన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోయిందని, దీంతో పలు సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నట్లు చెప్పారు. ప్రతి నెలా ప్రభుత్వానికి రూ.18,500 కోట్ల ఆదాయం వస్తోందని, అది సరిపోవడం లేదన్నారు. కనీస అవసరాలకే ప్రతి నెల రూ.22,500 కోట్లు కావాలన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు తీసుకురావడానికి ఇంకాస్త సమయం పడుతుందన్నారు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకొని పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ధర్నాలే చేయాల్సిన అవసరం లేదన్నారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. రాజకీయాల కోసం కొందరు నిరసనలను, ధర్నాలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ నేతల ఉచ్చులో పడితే చివరకు నష్టపోయేది ఉద్యోగులే అన్నారు. ఒప్పంద ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఉన్నప్పటికీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సర్వశిక్షా అభియాన్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే కోర్టుల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అవకాశం లేకపోయినప్పటికీ రెగ్యులరైజ్ కోసం పట్టుబడితే సమస్య పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదని గుర్తించాలన్నారు.



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు..

- ఫార్ములా ఈ-రేసింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న ఏసీబీ
- ఈ నెల 6న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం
- దాన కిశోర్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తోన్న ఏసీబీ

హైదరాబాద్,జనవరి03,(నిజం చెపుతాం) మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ-రేసింగ్ కేసును ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ-ఆపరేషన్స్ లిమిటెడ్ మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటు చేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ నుంచి పలు విడతలుగా సమాచారం సేకరించింది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా, ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలు ఉన్నట్టు ఏసీబీ భావిస్తోంది. వీటి ఆధారంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది.

## గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టాము

- నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ
- మేం అద్దాల మేడలో ఉండటం లేదు
- పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని
- బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ,జనవరి03,(నిజం చెపుతాం) మోదీ తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని... కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు. ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

### బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్..

అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి... వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి... లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

## ఆర్ఆర్ఆర్ కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- నాగపూర్-విజయవాడ కారిడార్ కోసం భూసేకరణ ప్రక్రియ చేపట్టాలన్న సీఎం
- అటవీ శాఖ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న సీఎం
- అటవీ శాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచన



హైదరాబాద్,జనవరి03,(నిజం చెపుతాం) రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో ఆర్ఆర్ఆర్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ప్రాజెక్టులపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రీజినల్ రింగ్ రోడ్డుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నాగపూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతి లోగా పూర్తి చేయాలన్నారు. అటవీ శాఖ పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. అటవీ శాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. సమన్వయం కోసం ఈ రెండు శాఖల నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించాలన్నారు. ఈ రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఏమాత్రం గౌరవం దక్కలేదు

- అధికారంలో ఉన్నన్నాళ్లు బీసీలు గుర్తుకు రాలేదని మండిపాటు
- పదేళ్ళు బీసీలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీత



హైదరాబాద్,జనవరి03,(నిజం చెపుతాం) ఎన్నికల సమయంలోనే బీఆర్ఎస్ నేతలు బీసీల గురించి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పాలనలో బీసీలకు ఏమాత్రం గౌరవం దక్కలేదన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ నేతలకు బీసీలు గుర్తుకు రాలేదని, ఇప్పుడు మాత్రం వారి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో బీసీలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ ముఖ్య రాజకీయ పదవుల్లో ఏదో ఒక పదవిని బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ పార్టీలో ఒక కులానికి చెందిన వ్యక్తి సీఎం అయితే... మరో కులానికి చెందిన వ్యక్తి పీసీసీ చీఫ్ అయ్యారని తెలిపారు. పార్టీలో తానూ హక్కుదారుడినే అని ఈటల రాజేందర్ అన్నందుకే ఆయనను బయటకు పంపించారన్నారు. బీసీ హాస్టళ్లను బీఆర్ఎస్ పదేళ్లు పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించిందే బీఆర్ఎస్ అన్నారు. తమ ప్రభుత్వం చేయిస్తున్న కుటుంబ సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టి నిపుణులతో చర్చించి అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీలో వ్యక్తుల ఇష్టాయిష్టాలతో సంబంధం ఉండదన్నారు. పార్టీ అజెండానే ముఖ్యమన్నారు.

## రైతులు బిచ్చమెత్తుకోవాలని భావిస్తున్నారా?

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం

- రైతులను దొంగలుగా చిత్రీకరించే ఆలోచన మానుకోవాలని హితవు
- రైతులను డిక్లరేషన్ ఇవ్వమనడంపై కేటీఆర్ ఆగ్రహం
- రైతుబంధు పక్కదారి పట్టి ఉంటే నిరూపించాలని సవాల్



హైదరాబాద్,జనవరి03,(నిజం చెపుతాం) రైతు భరోసా కోసం రైతులు బిచ్చమెత్తుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రైతులను యాచించే వారిగా చిత్రీకరించే ఆలోచన... దొంగలుగా చిత్రీకరించే ఆలోచన మానుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులకు సంక్రాంతి లోపే రైతుబంధు పడేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వద్దామని పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు.

### రైతును డిక్లరేషన్ కోరడంపై కేటీఆర్ ఆగ్రహం..

రైతుల నుంచి ప్రభుత్వం డిక్లరేషన్ కోరడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. డిక్లరేషన్ ఇవ్వాల్సింది రైతులు కాదని... ప్రభుత్వమే రైతులకు ప్రమాణ పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు ప్రమాణ పత్రం ఇవ్వాలనేది దిక్కుమాలిన పద్ధతి అన్నారు. డిక్లరేషన్ ద్వారా రైతులను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు.

## జీడిమెట్ల పారిశ్రామికవాడలో భారీ అగ్ని ప్రమాదం



హైదరాబాద్,జనవరి03,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లోని జీడిమెట్ల పారిశ్రామికవాడ పరిధిలోని దూలపల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఇక్కడి రిషిక కెమికల్స్ గౌడౌన్‌లో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు, మంటలతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు శ్రమించారు. ఈ ఘటనతో దూలపల్లిలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

# శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పాలకూర్ల సతీష్ గౌడ్ కి సన్మానం

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ఎండి రహీం షరీఫ్



సంస్థాన్ నారాయణపురం,జనవరి3,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయం,(ప్రాచీన శివాలయం)యొక్క నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పాలకూర్ల సతీష్ గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ఎండి రహీం షరీఫ్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ,సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ,రాచకొండ రమేష్,గునిగంటి రాజు,సురేపల్లి మోహన్,తదితరులు,పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ శాఖలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



### -మారం శ్రీనివాస్

మిర్యాలగూడ జనవరి 3(నిజం న్యూస్ )మిర్యాలగూడ విద్యుత్తు డివిజన్ ఆఫీసు ఆవరణలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా అన్ని యూనియన్లు సంఘాల ఇంజనీర్స్ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్టర్స్ పాల్గొని సావిత్రిబాయి ఫోటోకు బీసీ నాయకులు మారం శ్రీనివాస్ ఇంజనీర్స్ నాయకులు రవీందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మారం శ్రీనివాస్ విద్యుత్ బిసి సంఘం నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు కవయిత్రి సావిత్రిబాయి పూలే జనవరి మూడున 194వ(1831) జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రతి సంవత్సరం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమని ప్రభుత్వానికి విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తూ సావిత్రిబాయి పూలే చదువు చెప్పిన భూమిగా వర్ణిస్తూ స్త్రీ విద్య విప్లవకర్త సావిత్రిబాయి పూలే ఆదర్శమని వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 327 యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు రాజేశ్వరరావు, 1104 యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి షఫీ, నరేందర్ రెడ్డి, టి ఆర్ వి కె ఎస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, సైదులు మైనార్టీ సంఘం, రిజ్వాన్, సత్తార్ ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు ఏఈలు బాలు, అమర్ సింగ్, మరియు అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్, హరికిషన్, ఏఈ ప్రభాకర్, శివ, రవీందర్, నవీన్ రెడ్డి, నాగమణి, పద్మ, సీతారాములు, కృష్ణ, ఉదయ చారి, ఎల్లయ్య చారి, ప్రసాద్, విజయ శేఖర్, నరసింహ, అధికారులు సబ్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లు ఉద్యోగులు తదితరులు సావిత్రిబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు...

# ట్రాఫిక్ పై అవగాహన కల్పించిన రాచకొండ ట్రాఫిక్ పోలీసులు



ఆలేరు జనవరి 3 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, రాచకొండ ఎల్బీనగర్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ సోమ్నాథ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు దాటిన విద్యార్థులు మాత్రమే డ్రైవింగ్ చేయాలని లైసెన్స్ ఉండాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. అలాగే ఇటీవల కొన్ని చిన్న చిన్న తప్పిదముల వల్ల ఎంత పెద్ద నష్టాలు జరిగాయో వారి కుటుంబాలు ఇంతగా రోజున అనుభవిస్తాలే విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా తెలియజేశారు. మైనర్ విద్యార్థులు వెహికల్స్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమనికి విద్యార్థిని విద్యార్థులు దాదాపు 160 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జయ భార్గవి, ఉపాధ్యాయులు నాంపల్లి వెంకటేశ్వర్లు, పల్లం రవి, గంగాధరి శ్రావణ్ కుమార్, అంకం రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



రాజపేట,జనవరి3 (నిజంచెపుతాం) రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలు



### - బిఎల్ఆర్ ఆధ్వర్యంలో

మిర్యాలగూడ, జనవరి 3(నిజం న్యూస్ )భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే గారి జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “సావిత్రి బాయ్ పూలే గారు అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలే గారితో కలిసి సమాజానికి వెలుగునిచ్చిన మహనీయులు. భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా వారు చేసిన సేవలు నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శం. పూలే దంపతులు విద్య ప్రాధాన్యతను తెలియజేసి ప్రతిఒక్కరికీ విద్య అందిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారు. వారి జీవితాన్ని స్మరించుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణం” అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ సమాన ఉత్సాహంతో పాల్గొన్నారు.



మిర్యాలగూడ జనవరి 3 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ నేతాజీ హై స్కూల్ లో ఈరోజు శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, నేతాజీ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, బడుగు జీవుల జీవితాల్లో మార్పు తెచ్చి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే త్యాగం స్ఫూర్తిదాయకమని తెలియజేశారు.అదేవిధంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, వారి కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. సురేష్ యాదవ్, బీసీ నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిమ్లా నాయక్, నూరి జబీన్, అలివేలు, సునీత, కళ్యాణి, వసంత, శోభ, సైదమ్మ, సత్యం, పాఠశాల విద్యార్థులు సైతం ఈ వేడుకలకు హాజరై విజయవంతం చేశారు.

చౌటుప్పల్,జనవరి 3(నిజం చెపుతాం):తరతరాల చీకటిని తరిమికొట్టి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు విపంచి ఫౌండేషన్-తెలంగాణ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని వివేకానంద కోచింగ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం,సమ సమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రాత్మకమని కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత నకిరేకంటి సతీష్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందం పబ్బతి సిద్ధార్థ, టి.మానస,అమీషా, ముశం నిఖిత,కోచింగ్ సెంటర్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం,జనవరి3,(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన చాంద్ పాషా అనారోగ్యంతో మరణించారు.ఈ నేపథ్యంలో మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ వద్ద ఉదయం సంతాప సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మునగల రమణారెడ్డి,మాజీ సర్పంచ్ మల్లపెల్లి ప్రముఖ రెడ్డి సునీత,గ్రామ కార్యదర్శి అమరేందర్,కాంగ్రెస్ గ్రామ శాఖ సురేష్ యాదవ్,సింగిల్ విండో డైరెక్ట్ ముత్యాల అంజయ్య,తోకల రాంరెడ్డి,ముత్యాల చంద్రయ్య,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్ నారాయణపురం,జనవరి3,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం లో బీసీ సంఘం ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటు పడిన మహిళ చైతన్యమూర్తి సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.



మిర్యాలగూడ జనవరి 3 (నిజం న్యూస్)నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ భవనంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, తెలంగాణ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులు, తిరుమలగిరి అశోక్, పుష్పల సత్యం, కంచి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




మిర్యాలగూడ జనవరి 3(నిజం న్యూస్ )పట్టణంలోని శ్రీ గౌతమి బాలికల జూనియర్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ నేతృత్వంలో సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నకిరేకల్ జనవరి 3( నిజం న్యూస్ నరికల్ ): నల్లగొండ జిల్లా నకిరేకల్ లోని ఉద్దీపన వివిఎం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ప్రముఖ విద్యావేత్త ఉద్దీపన పాఠశాల కన్సల్టెంట్ డాక్టర్ కే ఎన్ ఆనందన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య శాలువాలతో ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి పూలే గురించివిద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా సావిత్రిబాయి పూలే డాక్యుమెంటరీని చూపించారు.సావిత్రిబాయి పూలే త్యాగాలను పాఠశాల విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్దీపన అకాడమిక్ కోఆర్డినేటర్ కె రామకృష్ణ ఉపాధ్యాయులు రామయ్య నాగజ్యోతి సోనీ ఉషశ్రీ షైనీ హారతి జీనత్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్): మునుగోడు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సామాజిక ఉద్యమకారుని సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు...






ఆలేరు జనవరి 3 (నిజం చెపుతాం) మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న ఆ మహనీయురాలి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ మరియు ఆలేరు పి ఎస్ సి ఎస్ బ్యాంక్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్ లు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ మల్లేష్ గౌడ్, ఏ ఎం సీ మాజీ డైరెక్టర్లు,పత్తి వెంకటేష్,కుండే సంపత్,పట్టణ ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్,ఆర్గనైజింగ్ సెక్రటరి కూతాటి అంజన్ కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బెదరకోట దుర్గేష్,నియోజకవర్గ యూత్ విభాగం ఉపాధ్యక్షులు ఆలేటి అజయ్ కుమార్,సీనియర్ నాయకులు చిట్టిమిల్ల వెంకటేశం,మైనార్టీ నాయకులు ఎండి ఫయాజ్ ఖాన్,ఒకటవ వార్డు సభ్యులు నర్సింగ్ రావు,మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

### -సావిత్రీ బాయి పూలే మహిళలకు సకల హక్కుల సాధన కోసం పోరాడిన వ్యక్తి: -ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్
### -స్త్రీల విద్యాభివృద్ధి కోసం పోరాటం చేసిన దిశాలి సావిత్రీ బాయి పూలే: కుర్ర కృష్ణ కాంత్ నాయక్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత







మిర్యాలగూడ జనవరి 3 (నిజం న్యూస్)ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు ప్రధానోపాధ్యాయులు డి ధర్మనాయక్ గారి అధ్యక్షతన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినీలకు ఘనంగా శాలువ తో సన్మానించి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక మాట్లాడుతూ భారతీయ సంఘసంస్కర్త,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే. ఆమె కుల వ్యవస్థకు,పితృసామ్యానికి వ్యతిరేకంగా మహిళలకు సకల హక్కుల సాధన కోసం పోరాడి విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసి మహిళలందరూ చదువుకునేలా కృషిచేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో ఎన్ని రకాల అవంతరాలు ఎదురైనా మడమ తిప్పని దిశాలి సావిత్రీ బాయి పూలే. ఆమే స్త్రీల విద్యా అభివృద్ధి కోసం కృషిచేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు.లిఈ కార్యక్రమానికి పాఠశాల %ూూరాజ% చైర్మన్ భవానీ, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, థావుర్యా,సంతోష్, అనిత జ్యోతి, ధన లక్ష్మీ, అశ్విని, స్పందన, వెంకటరమణారెడ్డి,బెబి రాణి, వినోద, కాంతయ్య,కరుణాకర్, పద్మావతి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, స్వామి, మీనా, భవాని, సీమా, నస్రీన్, ధనమ్మ,పేరయ్య తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు వేలగొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -సాదువెల్లి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక
### -అధ్యక్షుడిగా ఇంజ కనకయ్య

యాదగిరిగుట్ట,జనవరి3 (నిజంచెపుతాం)యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్నిగురువారం రాత్రి ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా ఇంజ కనకయ్య,ఉపాధ్యక్షుడిగా జాలిగం కిరణ్,అధికార ప్రతినిధిగా ఇంజ నవీన్,ప్రధాన కార్యదర్శిగా ఇంజ కిషన్ ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు బూడిద జానీ మాదిగ హాజరై ఈ సందర్భంగా బూడిద జానీ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉప కులాలను జనాభా నిష్పత్తి గా ఏబిసిడి లు గా వర్గీకరణ చేయాలనీ 30 సంవత్సరాలనుండి పోరాడుతున్నడని,చిన్నపిల్లల గుండె జబ్బుల కోసం అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి తో కొట్లాడి ఆరోగ్యశ్రీ ని సృష్టించిది మంద కృష్ణ మాదిగనే అని అన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగే హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు,వేల గొంతుల భారీ ప్రదర్శన విజయవంతం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంచు ప్రేమ్,బొల్లారం నాగరాజు,సుంచు సిద్దు ఇంజ కుమార స్వామి,శ్రీను,సిద్దులు,యాకయ్య, నరసయ్య,భానుప్రసాద్,శివ కుమార్,జాలిగాం,శ్రీకాంత్, విజయ్,శూశాంత్,ఇంజ రాజు,కరుణాకర్,కోఠి తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్టియు టిఎస్ కాలెండర్ ఆవిష్కరణ



చౌటుప్పల్ జనవరి 3(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పిఆర్టియు టీఎస్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్ని అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని తెలియజేశారు. అదే విధంగా పాఠశాలలో కనీస వసతులు ప్రభుత్వము కల్పిస్తున్నందున ఉపాధ్యాయులు వాటిని సద్వినియోగం చేసుకుంటూ మన పాఠశాలకు వచ్చేటటువంటి బడుగు బలహీన వర్గాల విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి శాశక్తుల ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయ యొక్క సమస్యలు సాధించడానికి ముందుంటుందని రాష్ట్రంలో ఉపాధ్యాయుల అభ్యున్నతికి పాటుపడేది ఎల్లప్పుడూ ముందుండి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తున్నటువంటి ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కోమటిరెడ్డి మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శెట్టి శ్రీనివాస్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గడ్డం భాస్కర్, వర్త్యబిక్కు, మేడి యాదయ్య, గౌరవ అధ్యక్షులు శ్రీపతి నర్సయ్య, భాస్కర్ రెడ్డి, విజయమ్మ, నరేష్ రెడ్డి, లింగయ్య, లక్ష్మణ్ నాయక్, తేజ, ఉస్మాన్, విశ్వనాథం, సరిత, వెంకటేశ్వర రావు, దేవేందర్ , భాస్కర్, నాగమణి, వసంత, మారయ్య, శ్రీదేవి, రమణి, జానకి, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల సమ్మె పై అధికారులు స్పందించాలి...

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి - ఎండీ ఇమ్రాన్..**

**- 3వ రోజు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపిన హమాలీ కార్మికులు..**





చౌటుప్పల్, జనవరి 3(నిజం చెపుతాం): సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలీ రెట్ల జి.ఓ ను విడుదల చేయాలని గత 3 రోజులుగా హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న నేటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం రోజున సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో పెంచిన కూలి రేట్ల జి.ఓ ను విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె 3వ రోజు యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా 3వ రోజు చౌటుప్పల్ గోడౌన్ వద్ద హమాలీల సమ్మెకు ఇమ్రాన్ మద్దత్తు తెలిపి మాట్లాడుతూ పెంచిన కూలి రెట్ల జీవో విడుదల చేయాలని కార్పొరేషన్ రాష్ట్ర కమిషనర్ కు మరియు సంబంధిత అధికారులకు 18.12.2024 నాడు సమ్మె నోటీస్ ఇచ్చిన నేటికీ స్పందించలేదని, హాస్టళ్లకు మరియు స్కూళ్లకు బియ్యం వేయాలని సాకుతో అధికారులు హమాలీ కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అయన అన్నారు. గత 3 నెలల క్రితం తేదీ 4 10 2024 నాడు సివిల్ సప్లయి కమిషనర్ సమీక్షంలో జరిగిన చర్చలకు సంబంధించిన జీవో కాపీ విడుదల చేసే వరకు సమ్మె ఎదవిదిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, ఏఐటీయూసీ నాయకులు ఎండీ రెహ్మాన్, హమాలీ యూనియన్ నాయకులు బోదుల యాదయ్య, కొక్కు సైదులు, కె. శంకరయ్య, ఈశ్వర్, వెంకటయ్య, లింగస్వామి, శ్రీకాంత్, సంజీవ, స్వామి, మహేష్, స్వీపర్ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ జనవరి 3(నిజం న్యూస్ రవీంద్ర భారతిలో జరిగిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకల్లో బీసీ ఉద్యమ నేత జాజుల లింగంగౌడ్ పాల్గొన్నారు. భారతదేశంలోని మహిళా విద్యకు ప్రథమ పురస్కారిణిగా నిలిచిన సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడుతూ, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. లింగంగౌడ్ మాట్లాడుతూ మహిళలు అనేక అవమానాలు ఎదుర్కొని విద్య ద్వారా సామాజిక మార్పు తీసుకురావడంలో సావిత్రిబాయి పూలే కృషి అద్భుతమని, ఆమె ఆశయాలు నేటికీ ప్రాసంగికమని చెప్పారు. మహిళలు ప్రతి పరిస్థితిలో చదువుతో సమాధానం చెప్పాలనే సంకల్పంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, ఆనంతుల సాయి రవి తదితరులు పాల్గొన్నారు.

### 2. బీసీ సంక్షేమ సంఘం నూతన కాలమానిని ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్..





బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రూపొందించిన నూతన కాలమానిని హైదరాబాదులోని రవీంద్ర భారతిలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీలకు న్యాయం చేయగలదని, సామాజిక న్యాయం కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని తెలిపారు. లింగంగౌడ్ మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయి, తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, అనంతుల సాయి, బండి గారి భరత్ రవి, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 03(నిజం చెపుతాం) సామాజిక సంఘసంస్కర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి సతీమణి, చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం రోజు భువనగిరి పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం మనకు ఎంతో గర్వంగా ఉందని. అలాంటి మహనీయుల జయంతి కార్యక్రమాలను జరుపుకొని, వారి ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలని.. మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలని కార్యక్రమానికి వచ్చిన నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరు అశోక్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, భువనగిరి నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు సాబన్ కార్ వెంకటేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు అశోక్ చారి, తుర్కపల్లి మండల అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ పంగి రెక్కల స్వామి, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, పిట్టల బాలరాజ్, కాలేరు వినోద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బీసీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




మునుగోడు జనవరి 03 (నిజం న్యూస్):-భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సామాజిక ఉద్యమకాన్ని సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనారి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి బిసి మోర్చా రాష్ట్ర పబ్లిక్ సిటీ కార్యదర్శి ముంగి ధనంజయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్బి, బీజెపి సీనియర్ నాయకులు భవనం మధు సూధర్ రెడ్డి, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, నియెజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య, సీనియార్ నాయకులు బొల్గురి రమేష్, పర్శె అంతిరెడ్డి, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కొత్త శంకర్, కర్నాటి శేఖర్ గౌడ్, ఏర్పుల క్రాంతి కుమార్, బొల్గురి కృష్ణ, కొండ మల్లేష్, బిజెవైయం మండల అధ్యక్షులు కరిగె అనిల్, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి స్వామి, పెర్లమాండ్ల రాము, బిజెపి ఓ బిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లి కంటి రమేష్, బొమ్మకంటి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ కార్మికులకు స్వెటర్ ల పంపిణీ చేసిన రాంజీ నాయక్

రాజాపేట, జనవరి3(నిజంచెపుతాం) కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహన్ దాతృత్వాన్ని చాటాడు. విపరీత చలిగలుల మధ్య తెల్లవారుజామునే పుట్టగూడెం గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తుండని గమనించి, శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బందికి స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తన సంపాదనలో తానుకు తోచినంత ప్రజలకు ప్రజా సేవా చేస్తున్నానని, సొంత ఊరి కోసం ఏదో చేయాలనే తపన ఉందని ఒక్కప్పుడు పేదరికంలొ ఉడేవాడినన్నారు. గ్రామం ఆర్థికంగా, మౌలిక వసతులు విద్య వైద్య పరంగా అభివృద్ధి చెందాలని తన ఆకాంక్ష అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా లచ్చ నాయక్, భూక్యా రమేష్ నాయక్, భూక్యా చందు నాయక్, మాడోత్ రమేష్ నాయక్, భూక్యా సీతారాం నాయక్, మాడోత్ ఆంజు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా శ్రీకాంత్ నాయక్, మూడవత్ సీతారాం నాయక్, భూక్యా నాగరాజు, ముడవత్ దేవదాస్, నామ, నవీన, భూక్యా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు...



తంగళ్లపల్లి, జనవరి 3, (నిజం చెపుతాం) మొన్నటి రోజున సిరిసిల్ల టౌన్ బిజెపి అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అనే వ్యక్తి బిజెపి సిరిసిల్ల టౌన్ వాట్సప్ గ్రూప్లో ముస్లీంల ఆరాధ్య దైవ మైన మహమ్మద్ ప్రవక్త పై, ముస్లీంల మనోభావాలను కించపరిచేలా అనుచిత వాక్యాలు చేసినందున ఆ వ్యక్తి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలనీ తంగళ్ళపల్లి మండల కేంద్ర%శీ%లో గల పోలీస్ స్టేషన్లో, ఎస్సై రామ్మోహన్ కి తంగళ్ళపల్లి మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మదీనా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి. కాసిం, ఎండి. హైదర్ ఎండి. గౌస్ ఉద్దీన్, మౌలానా షేక్, అక్రం రాజా, ఎండి. ఖాళీద్, ఎండి. ఇమామ్, ఎండి. సలీం, ఎండి జానీ, ఎండి. రఫిక్, ఎండి. సలీం, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే :బి ఎల్ ఆర్



అడవిదేవులపల్లి:జనవరి 03(నిజం న్యూస్) కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్నెబోయిన మల్లికార్జున్ తండ్రి అన్నెబోయిన వెంకటేశ్వర్లు శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ బాలు నాయక్, మరియు మండల కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ జనవరి 3 (నిజం చెపుతాం) భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

## జాతీయ బీసీ యువజన సంఘం మండల కమిటీ నియామకం



ముస్తాబాద్, జనవరి 3, (నిజం చెపుతాం) జాతీయ బీసీ యువజన సంఘం ముస్తాబాద్ మండల కమిటీని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ప్రకటన విడుదల చేశారు. ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన శీల ప్రశాంత్, మోరాయిపల్లి గ్రామానికి చెందిన మెరుగు నవీన్ కుమార్ ను ఉపాధ్యక్షులుగా, గూడెం గ్రామానికి చెందిన కోలా అక్షయ్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా, నామాపూర్ గ్రామానికి చెందిన బండిపెల్లి నవీన్ ని కార్యదర్శిగా, చికోడ్ గ్రామానికి చెందిన ఊరడి ప్రశాంత్ నీ కోశాధికారిగా, చిప్పలపల్లి గ్రామానికి చెందిన మేకల లింగం ని సహాయ కార్యదర్శిగా, మండల గౌరవ అధ్యక్షులుగా రంజాన్ నరేష్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ, తంగళ్ళపల్లి గౌరవ అధ్యక్షుడు ఏగుర్ల ప్రశాంత్, చందుర్తి, రుద్రంగి మండలాల గౌరవ ధ్యక్షుడు నాగం మురళి, వేములవాడ రూరల్ మండలం ఉపాధ్యక్షుడు వంగ మహేందర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా పూలే జయంతి

రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 3, (నిజం చెపుతాం) సావిత్రిబాయి పూలే జయంతి సంధర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సమాజ సేవకురాలుగా దేశంలోనే పేరుగాంచిన మహిళామూర్తి సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించి, కళాశాల విద్యార్థినులకు లెక్చరర్ల ఆధ్వర్యంలో సాయంకాల అల్పాహార పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది, దీనికి జిల్లా ఇంటర్ విధ్యాధికారి (డిఐఇఓ) వై. శ్రీనివాస్ ముఖ్య అథితిగా, మున్సిపల్ కమీషనర్ కుమారి డి. లావన్య ప్రత్యేక అథితిగా వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా గౌరవ జిల్లా అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ డి. వనజా కుమారి మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచి కళాశాలలో అధిక సమయం కేటాయించి స్టడీ అవర్స్ ప్రతిరోజు ఒక గంట ఎక్కువగా కళాశాలలోనే ఉండి చదవాలని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులందరు కలిసి పరీక్షల వరకు అల్పాహారం ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి కళాశాలకు గొప్ప పేరు తేవాలని తెలిపారు,

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తల్వునూర్ లో సిసి కెమెరాల ఏర్పాటుకు టివి వితరణ



రేవల్లి మండల రిపోర్టర్ 03 (నిజం చెపుతాం) రేవల్లి మండలం తల్వునూర్ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం గ్రామానికి చెందిన గృద్దంటి రాజ భాస్కర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి, వృత్తి న్యాయవాది, రేవల్లి మండల ఎస్ఐ రాము సమక్షంలో 32 అంగుళాల ఎల్ఇడి టీవి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాము మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం ముఖ్యమైన మూడు చోట్ల కెమెరాలు పెడతామని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. గ్రామంలో మైనర్ బాలురకు టూవీలర్ మరియు ట్రాక్టర్లు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో రేవల్లి మండల ఎస్ఐ రాము, జి. రాజ భాస్కర్ రెడ్డి, యం.రాజవర్ధన్ రెడ్డి, టి. యాదయ్య, బి.నందు పంచాయతీ సెక్రెటరీ రమేష్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

# ఎస్‌జిటియు క్యాలెండర్ ఆవిష్కరణ



గోపాల్పేట మండల రిపోర్టర్ తేదీ 3 శుక్రవారం (నిజం చెబుతాం)ఎస్ జి టి యు క్యాలెండర్ను గోపాలపేట మండల విద్యాధికారి కే శ్రీనివాస్ గౌడ్ గారు ఎం ఆర్ సి గోపాల్పేట్ నందు ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో వనపర్తి ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు శ్రీరామ్మూర్తి గారు ఎస్ జి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె భాస్కర్ గారు ఎస్ జి టి యు మండల అధ్యక్షులు బంగరయ్య గారు ఎస్ జి టి యు మండల ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గారు మండలంలోని ఉపాధ్యాయులు మరియు మహిళా ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది

# సావిత్రిబాయ్ పూలే దేశానికే ఆదర్శం - ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా. యండి. ఆరిఫుద్దీన్



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ జనవరి 03 ( నిజం చెపుతాం ):-ఘనంగా తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి జాతీయ మహిళ దినోత్సవం అధికారికంగా గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం పట్ల సామాజిక కార్యకర్త, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ డా. యండి. ఆరిఫుద్దీన్ హర్షం వ్యక్తం చేసారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి లో ఉన్న వంగూరు తెలంగాణ సోషల్ వేల్ఫేర్ స్కూల్, కాలేజ్ లో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించి టీచర్స్ ను శాలువ, మెడల్స్ తో ఘనంగా సన్మానించిన అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో స్కూల్ కాలేజ్ ప్రిన్సిపాల్స్, స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

## - జిల్లా ప్రధాన కార్యదర్శి బీ. ప్రతాప్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ టీచర్స్ యూనియన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన వనపర్తి డిఇఓ అబ్దుల్ గని. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముదిరాజ్ అనిల్ కుమార్, రామ్మూర్తి, వెంకటేశ్వరరావు. వెంకటేష్, నరేందర్ రెడ్డి, కుమ్ము వెంకటేష్, బంకల రవి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా...సావిత్రిబాయి పూలే జయంతి



నిజం చెపుతాం. రామగుండం జనవరి 3. సావిత్రి భాయి పూలే జయంతి పురస్కరించుకొని, రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో.. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో... నగర మేయర్ బంగి అనిల్ కుమార్,కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు,సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్,నగర పాలక సంస్థ ,మెప్మా సిబ్బంది, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చైతన్య సదస్సుకు కలెక్టర్‌కి ఆహ్వానం

## - జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)నేడు జరగబోయే వినియోగదారుల చైతన్య సదస్సు వనపర్తి జిల్లాలో మహిళా డిగ్రీ కళాశాల యందు జరగబోయే చైతన్య సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారిని కలెక్టర్ చాంబర్లో కలిసి రేపు జరగబోయే చైతన్య సదస్సుకు ఆహ్వానం ఇవ్వడం జరిగింది.మనమంతా వినియోగదారులం, ఉదయం లేచింది మొదలుకొని రాత్రి నిద్ర పోయేంతవరకు వివిధ రకాల సేవలు పొందుతూ ఉన్నాము,అనేక రకాల వస్తువులు కొనుగోలు చేస్తున్నాము, మనము చెల్లించే డబ్బులకు సరియైన ప్రతిఫలం పొందలేకపోతున్నామ???? కల్తీలు, మోసపూరిత ప్రకటనలు, తూనికలు కొలతలలో మోసాలు, ఇన్సూరెన్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, విద్య, వైద్యం, రవాణా శాఖలు అందించే సేవలలో లోపాలు,ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు, తదితర విషయాలలో వినియోగదారుడు నిత్య జీవితంలో కష్టనష్టాలు ఎదుర్కొనే తరుణంలో 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం వినియోగదారుడి పాలిట పశుపాదాస్త్రముగా తోడ్పడనుంది,కావున వినియోగదారులమైన మనము వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు తెలుసుకుందాము. చైతన్యవంతులం అవుదము ఈ సదస్సులో వక్తలు శంకర్ లాల్ చౌరస్య అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (సి ఎ సి టి ఒ)ఉపాధ్యక్షులు డి.గోపాల్ నారాయణ గారు, రీజినల్ కార్యదర్శి కెప్టెన్ విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ బిఆర్ అంబేద్కర్ కాలేజ్ నారాయణగూడ హైదరాబాద్,(సి ఎ టి సి ఓ) పిఆర్వో.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా వినియోగదారు సంఘాల సమాఖ్య. కొమ్ము వెంకటేష్,బి. ప్రతాప్ రెడ్డి, బంకల రవీందర్. అరవింద్ రెడ్డి. భీముడు. పాల్గొన్నారు.కొమ్ము చారిటబుల్ ట్రస్ట్



# మహిళా ఉపాధ్యాయులకు సముచిత గౌరవం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన తెలంగాణ సర్కార్,మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించి గౌరవించడం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినిలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని, జనవరి 3న నిర్వహించే సావిత్రిబాయ్ పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలోసావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ...అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు.భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా ఉపాధ్యాయినిలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు.వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శనను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులు అందరూ చదువుతోపాటు ఆటపాటలపై దృష్టి



సారించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు టై బెల్టుల ను అందజేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు మహిళా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చైతన్య సదస్సుకు ఎస్పీకి ఆహ్వానం

## - జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య మరియు కొమ్ము చారిటబుల్ ట్రస్ట్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 03 (నిజం చెపుతాం)నేడు 04.01.2024 జరగబోయే వినియోగదారుల చైతన్య సదస్సు వనపర్తి జిల్లాలో మహిళా డిగ్రీ కళాశాల యందు జరగబోయే చైతన్య సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారిని కలెక్టర్ చాంబర్లో కలిసి రేపు జరగబోయే చైతన్య సదస్సుకు ఆహ్వానం ఇవ్వడం జరిగింది.మనమంతా వినియోగదారులం, ఉదయం లేచింది మొదలుకొని రాత్రి నిద్ర పోయేంతవరకు వివిధ రకాల సేవలు పొందుతూ ఉన్నాము,అనేక రకాల వస్తువులు కొనుగోలు చేస్తున్నాము, మనము చెల్లించే డబ్బులకు సరియైన ప్రతిఫలం పొందలేకపోతున్నామ???? కల్తీలు, మోసపూరిత ప్రకటనలు, తూనికలు కొలతలలో మోసాలు, ఇన్సూరెన్స్, ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, విద్య, వైద్యం, రవాణా శాఖలు అందించే సేవలలో లోపాలు,ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు, తదితర విషయాలలో వినియోగదారుడు నిత్య జీవితంలో కష్టనష్టాలు ఎదుర్కొనే తరుణంలో 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం వినియోగదారుడి పాలిట పశుపాదాస్త్రముగా తోడ్పడనుంది,కావున వినియోగదారులమైన మనము వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు తెలుసుకుందాము. చైతన్యవంతులం అవుదము ఈ సదస్సులో వక్తలు శంకర్ లాల్ చౌరస్య అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (సి ఎ సి టి ఒ)ఉపాధ్యక్షులు డి.గోపాల్ నారాయణ గారు, రీజినల్ కార్యదర్శి కెప్టెన్ విజయ్ కుమార్ ప్రిన్సిపాల్ బిఆర్ అంబేద్కర్ కాలేజ్ నారాయణగూడ హైదరాబాద్,(సి ఎ టి సి ఓ) పిఆర్వో.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా వినియోగదారు సంఘాల సమాఖ్య. కొమ్ము వెంకటేష్,బి. ప్రతాప్ రెడ్డి, బంకల రవీందర్. అరవింద్ రెడ్డి. భీముడు. పాల్గొన్నారు.కొమ్ము చారిటబుల్ ట్రస్ట్



# ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేద్దాం...

నిజం చెపుతా%శీ%. రామగుండం జనవరి 3.బాల కార్మిక వ్యవస్థ ను రూపు మాపుదాంకమీషనరేట్ పరిధి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీ సమీక్షా సమావేశంప్రతి ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలిప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ -%శ×% ను ప్రతి ఒక్కరూ.. అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షత నా ఈరోజు వివిధ ప్రభుత్వ శాఖ లతో నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ఆపరేషన్ స్మైల్ -%శ×% లో పాలుపంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని అన్నారు. కానీ క్షణికావేశంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని,ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ 'అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి ,తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన



1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు,ఇదే పనిపై ఇటుక బట్టి లు, వివిధ రకాల పరిశ్రమలు,రైల్వే స్టేషన్లు,బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి.



మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్- రమేష్ బాబు,ఎస్.ఐ- రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య,సి.డబ్లు.సి చైర్మెన్-శ్రీధర్,డీ.ఏం %డ% హెచ్.ఓ-అన్నప్రసన్న కుమారి,లేబర్ ఆఫీసర్- హేమలత %డ% సత్యనారాయణ, డి.సి.పి.ఓ- కమలాకర్ %డ% ఆనంద్, పి.ఓ- జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ - సత్యనారాయణమూర్తి %డ% అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్- రజీత, చైల్డ్ లైన్- ఉమాదేవి, రమాదేవి % డ% ప్రవీణ్ కుమార్, సి.డబ్లు.సి మెంబర్-శ్యామ్ సుందర్, సుమలత మరియు సబ్ డివిజనల్ ఇన్చార్జి మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ స్థలాల్ని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలి

నిజం చెపుతాం. రామగుండం జనవరి 3.జిల్లా అదనపు కలెక్టర్డంపింగ్ యార్డ్ స్థలాన్ని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా,అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి )జె.అరుణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించారు.ముందుగా రామగుండం లోని సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి పూర్తి సామర్థ్యంతో పని చేసేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు.నీటిని పూర్తిగా శుద్ధి చేసిన తరువాతనే బయటకు వదలాలని అన్నారు. అలాగే ప్లాంట్ లో పని చేసే సిబ్బందికి అవసరమైన మరుగు దొడ్లు తదితర వసతులు కల్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్



ఆదేశాల మేరకు,ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ - 4 సమీపంలో డంపింగ్ యార్డ్ కొరకు సింగరేణి సంస్థ కేటాయించిన స్థలం ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం గోదావరి ఒడ్డున ఉన్న హిందూ శ్మశాన వాటిక ను సందర్శించారు.శ్మశాన వాటికలో అంత్యక్రియల కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు,సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.శ్మశాన వాటికలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని అన్నారు.ఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాయలింగు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డి ఇ శాంతి స్వరూప్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి తదితరులు ఉన్నారు

# ఎంపీ వద్దిరాజు స్వగ్రామంలో పాఠశాల సందర్శన




**- వద్దిరాజు రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 03, (నిజం న్యూస్).రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ముందుకు సాగుతున్నారు.ఇందులో భాగంగా ఆయన గ్రామ పెద్దలతో కలిసి బుధవారం పాఠశాలను సందర్శించి పరిశీలించారు,చర్చించారు.తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో గతంలో మౌలిక సదుపాయాల కల్పనకు అన్నదమ్ములతో కలిసి తోడ్పాటు అందించారు. భవిష్యత్ తరాల వారికి మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా ఈ పాఠశాలల రూపురేఖల్ని మార్చాలని, ఇప్పుడున్న చోటనే కొత్త భవనాలను నిర్మించాలని ఎంపీ రవిచంద్ర ప్రణాళికలు సిద్ధంచేస్తున్నారు.ఇందుకుగాను ఎంపీ రవిచంద్ర ఎంపీ నిధులతో పాటు పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా గెయిల్,భారత్ పెట్రోలియం, హిందూస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ తదితర సంస్థల సహకారం తీసుకుని ఈ పాఠశాలలను ఆధునికంగా నిర్మించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు.

# ఈసారి సర్పంచ్ పదవి ఎవరిని వరించేను?

## ⏭ తండ ధర్మారం గ్రామపంచాయతీ నుండి ఆశావాహులు అనేకులు



⏭ ఆశావహులు ఉన్నారు మరి మీరందరూ నిజమైన అర్హులేనా?.

⏭ తండ లోని కొందరు పెద్ద మనుషులు అర్హులు కాని వారిని సర్పంచ్ గా నిలబెట్టి గెలిపించుకోవాలని చూస్తున్నారా?

⏭ అర్హులు కాని వారిని గెలిపించుకొని తాము పెత్తనం చెలాయించాలని చూస్తున్నారా?

⏭ ఇదే జరుగుతే గతంలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరిగేనా?

**స్టేట్ బ్యూరో నిజం న్యూస్ జనవరి 03 (నిజం చెపుతాం)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామపంచాయతీ నుండి ఈసారి సర్పంచ్ బరిలో అనేక మంది ఆశావాహులు ఉన్నారు. వీరిలో నిజమైన అర్హులు ఎంతమంది. తండ ధర్మారం గ్రామపంచాయతీ అయినప్పటినుండి గుగులోత్ బగ్గ నాయక్ తనదైన శైలిలో తండాను అభివృద్ధి పదంలో పయనింపచేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో తండా ధర్మారానికి గుర్తింపు వచ్చేలా పరిపాలన సాగించాడు. అది ఈనాటి ఆశవావులకు సాధ్యమయ్యేనా?. మా నిజం న్యూస్ సేకరించిన సమాచారం ప్రకారం ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికలలో రసవత్తరమైన పోరు జరగనుందా? ఎందుకంటే ఈసారి సర్పంచ్ బరిలో విశ్రాంత ఉద్యోగులు యువకులు కూడా ఎన్నికల బరిలో ఉండే అవకాశం ఉంది. దీన్ని పట్టి చూస్తే ఇక తండ ధర్మారం గ్రామానికి ఏకగ్రీవం లేనట్లే కనిపిస్తుంది. ఈ ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఎవరికి అనుగుణంగా ఉన్న అభ్యర్థులను పార్టీలకు అతీతంగా నిలబెట్టుకునే ఆలోచనలో ఉన్నారు. ఇదే జరుగుతే అర్హత లేని వ్యక్తి కనుక ఎన్నికైతే గ్రామపంచాయతీ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇది ఇలా ఉంటే బగ్గ నాయక్ రాజకీయ వారసుడైన గుగులోత్ రాంబాబు నాయక్ నిలబెట్టిన అభ్యర్థికి ఎక్కువ శాతం ప్రజలు మద్దతు ఉన్నట్లు మా నిజం న్యూస్ సర్వేలో తెలుస్తుంది.

# శారీరక వ్యాయామం తో పాటు మానసికఒత్తిడితగ్గించుకున్నప్పు డే ఆరోగ్యం

**- డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్యే**



శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి వ ం ం ఖ ్య అతిథులుగామహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేశారు. తదనంతరం, 2025 ఉషోదయ క్యాలెండర్ ప్యాకెట్ క్యాలెండర్ డాక్టర్ దేవి రెడ్డి తో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గించుకున్నప్పుడే ఆరోగ్యం దక్కుతుందని అన్నారు. ఉషోదయన్స్ పలు సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ చేపడుతున్న సమాజ హితమైన కార్యక్రమాలకు వాకర్స్ అభినందనీయమని, సంస్థ చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఉంటుందని తెలియజేశారు.వాకర్ సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సుంకర వెంకటేశ్వర్లు దంపతులకు పదవీ విరమణ సన్మానం ఘనంగా చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉషోదయ అసోసియేషన్ బాధ్యులు ఆకుల శంబయ్య, బోనగిరి రవీంద్ర గుప్తా, తండ సదానందం, నల్లు సుధాకర్ రెడ్డి, దాసరి ప్రసాద్, కళ్లెం వెంకటరెడ్డి, కాపరబోయిన శ్రీనివాస్, సామ గోవర్ధన్, కన్న అశోక్, నక్క నాగార్జున, పమ్మి రాజు, సుంకర పరంధామయ్య, బొల్లం శ్రీనివాస్, సాదు మహిపాల్ రెడ్డి, బొడ్డుపల్లి ఉపేందర్, జంగాల విజయ్, నాళ్ల నర్సి%శీ%రావు, ఖలీల్, మార్కండేయులు, కుమార్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన వేయి గొంతులు లక్షడప్పుల ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలి

**- జిల్లా భూపాలపల్లి అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపు**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 3: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం రేగొండ మండల కేంద్రం వద్ద ఏర్పాటు చేయడం జరిగింది సభ అధ్యక్షులు రేగొండ మండల అధ్యక్షులు సిలువేరు సంపత్ మాదిగ అధ్యక్షత వహించగా, సమావేశానికి ముఖ్య అతిథిగా అంబాల చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ కళా బృందం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో లక్ష డబ్బులు వేల గొంతుల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా జరగబోతుందని తెలియజేశారు. దానిని విజయవంతం చేసుకోవడానికి కళాకారుల యాత్ర భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఫిబ్రవరి ఏడవ తేదిన ప్రారంభం కాబోతుందని, దానికి మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కుల సంఘాల నాయకులు వర్గీకరణ జరగాలని కోరుకునే ప్రతి బిడ్డ ఇంటికి తాళం వేసి చంకన డప్పు వేసుకొని కళాకారుల సన్నాహక యాత్రకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, మాదిగజిల్లా సీనియర్ నాయకులు మైస రమేష్ మాదిగ, రామ్ రాంచందర్ మాదిగ, కన్నూరి సారయ్య మాదిగ,ఎంఎస్పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ, ఎంఆర్పిఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ అంతడుపుల సురేష్, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు అంబాలా అనీల్ కుమార్ మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, భూపాలపల్లి ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షులు చిరుపంగా చంటి మాదిగ , రేగొండ మండల ఉపాధ్యక్షులు మోరే బిక్షపతి, గొరికొత్తపల్లి మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి మండల ఇన్చార్జి ఈర్ల రాంబాబు మాదిగ, గోరికొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జూపాక అశోక్ మాదిగ, నిజాం పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు కాడపాక రమేష్ మాదిగ, బొమ్మకంటి బీమ్ రాజు, మొగుళ్ళపల్లి మండల సీనియర్ ఇన్చార్జి జీడి సంపత్, సీనియర్ నాయకులు మాదిగ రౌన్ టాల రాజకుమార్ మాదిగ, రేగొండ మండల నాయకులు కొండమల్ల విష్ణు మాదిగ, గజ్జి రాజయ్య మాదిగ, బోట్ల రమేష్ మాదిగ, కన్నం పోచయ్య మాదిగ, శిలపాక భద్రయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గోదావరిఖని సబ్ డివిజన్ పరిదిలో మాంజ వాడకం నిషేదం




నిజం చెపుతాం. రామగుండం జనవరి 3.-నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవు: ఎసిపి గోదావరిఖనిగోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎసీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత చైనా మంజా వ్యర్ధాల వల్ల పక్షులతోపాటు, మనుషులకు హాని కలుగుతోందని గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా,నిలువ, రవాణా చేసినా ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 149వ జయంతి వేడుకలు

**- ప్రిన్సిపాల్ అండ్ డీసిఓ పి.అపర్ణ**



వరంగల్ ప్రతినిధి జనవరి 3 నిజం చెప్పుతా%శీ% వరంగల్ పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ నందు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ అండ్ డిసిఒ పి.అపర్ణ పాల్గొని మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయురాలందరికీ మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సావిత్రిబాయి పూలే సాధించిన విజయాలను నెంబరు వేసుకుంటూ సమాజంలో మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించగలరని చాటి చెప్పిన గొప్ప సామాజిక సంఘ సేవకురాలని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూల జన్మదిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షనీయమని ఈ ప్రకటన మహిళ ఉపాధ్యాయురాలందరినీ గొప్పగా సన్మానించినట్లేనని తెలియజేశారు. దళిత బహుజన స్రి జనోర్ధారణకు మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహిళా ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది

# మూడవ రోజుకు చేరిన హమాలీల సమ్మె



ఏటూరునాగారం జనవరి03 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ లో పనిచేస్తున్న హమాలీల సమ్మె మూడవ రోజుకు చేరుకున్నప్పటికీ అందించని ప్రభుత్వం. హమాలీల శ్రమణి దోచుకుంటున్న ప్రభుత్వం అని 2024వ సంవత్సరం జనవరి నెల నుండి పెంచిన రేట్లు జీవో మరియు 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేసి పీఎఫ్ సౌకర్యం ఆరోగ్య బీమా రక్షణ వెంటనే అమలు చేసి హమాలీల పని భద్రత కల్పించాలని రిటైర్డ్ హమాలీలకు పింఛన్ అమలు చేయాలని సిహెచ్ సుమన్ డీలర్ల మండల అధ్యక్షులు గద్దల జ్యోతి హమాలీల సమ్మెకు మద్దతు తెలిపారు. మూడవరోజు సమ్మెలో పాల్గొన్న హమాలీలు కొమరయ్య, బిక్షపతి, రమేష్, కుమార్, రవి, శ్రీధర్, కుమార్, బాబు, సురేష్, శ్రీను ఉన్నారు.

# ఐటీ డి ఏ అధికారులు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రి ల సందర్శన





ఏటూరునాగారం జనవరి03 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూర్ నాగారం ఐ టీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ఐ. ఏ. ఎస్. ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్, హన్మకొండ లో ని కొన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ హాస్పిటల్ లను ఐ టి డి ఏ అధికారులు స%శీ%దర్శి%శీ%చటం జరిగింది.సంరక్ష హాస్పిటల్, శ్రీనివాస కిడ్నీ సెంటర్, అజరా హాస్పిటల్, గార్డియన్ హాస్పిటల్, ప్రతిమ క్యాన్సర్ హాస్పిటల్, రోహిణి హాస్పిటల్, ఎన్ యస్ ఆర్ అపోలో హాస్పిటల్, రిలీఫ్ హాస్పటల్, రెడ్ క్రాస్ తదితర హాస్పిటల్ ను సందర్శించటం జరిగింది.హాస్పటల్ లలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి హాస్పిటల్ యజమాన్యాలను, అడ్మిట్ అయిన రోగులు మరియు వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. అన్ని వసతులు ఉచితంగా పేషెంట్స్ కు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ పేషెంట్స్ కు మరియు పేమెంట్ పేషెంట్స్ కు తేడాను పరిశీలించారు. గ్రామీణ నిరు పేదల కు ఆరోగ్యశ్రీ పథకం ఒక వరం అని, అర్హులు అందరూ వినియోగించు కోవాలని అన్నారు. ఆర్థోపెడిక్, న్యూరోలాజి, యురాలజి, కార్డియాలజీ, నెఫ్రాలజీ, పాలిట్రామా, తలసీమియా వంటి సేవలు ఉచితంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ లో అందుబాటులో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి. ఎం.ఎచ్. ఓ. డాక్టర్ . కె. క్రాంతి కుమార్, ఐటీడీఏ స్టాటిస్టికల్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎన్ ఎచ్ ఎం ప్రోగ్రామ్ మేనేజర్ మహేందర్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ పమ్మి విక్రమ్, టీ%శీ%లీడర్ సుమన్, టీం లీడర్ మధు, ఆరోగ్యమిత్ర కొండా రమేష్ లు పాల్గొన్నారు.

## బిట్స్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి )నిజం చెపుతాం) జనవరి 3: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలను సమర్పించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సావిత్రిబాయి పూలే సాధించిన విజయాలను నెమరు వేసుకుంటూ, సమాజంలో మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించగలరని చాటి చెప్పిన గొప్ప సామాజిక సంఘ సేవకురాలని, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని, ఈ ప్రకటన మహిళా ఉపాధ్యాయురాలందరినీ గొప్పగా సన్మానించినట్లేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మహిళా ఉపాధ్యాయురాలందరినీ ప్రిన్సిపాల్ సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి...





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**- కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి03 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు.ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన జి. నీరజ, వి. జ్యోతి, జె. మమత, టి. రాధిక, కే. భాగ్యలక్ష్మి, కె. జయశ్రీ, సిహెచ్. రాణి, ఎల్. పద్మ, వి. రమాదేవి, పర్వతాల రమాదేవి, సిహెచ్. మాధురి దేవి, ఏ. మధురిమ, కే. సునీత, జి. లక్ష్మి, పద్మావతి, రిజ్వానా కౌసర్ బేగం, ఏం. సమ్మక్క, బి. సుమలతాదేవి లను ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుల్లపల్లి సాంబయ్య, జి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, మేనక, వెంకటేశ్వర్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు మరియు జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాళులు



వరంగల్ ప్రతినిధి జనవరి 3 నిజం చెప్పుతా%శీ% వరంగల్ హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన వరంగల్ కూడా చైర్మన్ ఎనకాల వెంకట్రామ్ రెడ్డి పశ్చిమ ఎమ్మెల్యే రాయిని రాజేందర్ రెడ్డి కలెక్టర్ ప్రావీణ్య మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకేడే పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయునిల కు శాల్వాలతో సత్కరించి ఉపాధ్యాయ శుభాకాంక్షలు తెలియజేశారు. సావిత్రిబాయి పూలే జయంతిని ఇకనుంచి మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం గా జలపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని విజయంతి రోజున స్టేట్ ఫంక్షన్ గా జరపాలని అన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి03,( నిజం న్యూస్).జిల్లా కలెక్టరేట్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు. ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోనీ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీరబ్రహ్మచారి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలనువిద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారినరసింహస్వామి,సిపిఓ సుబ్బారావు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, డిహెచ్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, భద్రకాళి, తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రూ సెంటర్ నుండి మంగళి కాలనీ వరకు రోడ్డు పూర్తి చేయాలి

**- డివైడర్ సెంటర్ లైట్లను వేయాలి.**
**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య డిమాండ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 03లి (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుండి మంగళి కాలనీ వరకు రోడ్డు ను త్వరగా పూర్తి చేసి,డివైడర్ వేసి సెంటర్ లైట్లను వేయాలని శుక్రవారం స్థానిక మున్సిపల్ డి ఈ, సిపిఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ సూర్నపు సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గతం లో నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక, మంగళి కాలనీ, రాజలి పేట వరకు 80ఫిట్ల రోడ్డు ప్రతిపాధనలో ఉంది అని రోడ్డు వైపు ఉన్న పేదల ఇండ్ల ను కూల్చారు, పెద్దొళ్ళ ఇండ్లను ఆపి, తరువాత 66ఫిట్లకు కుదించి నట్టుగా చెప్పి మరికొందరి ఇండ్లను కూల్చారు. ఇప్పుడు మొత్తం గా 60ఫిట్ల వరకే రోడ్డు వేస్తూ ధనవంతుల ఇండ్ల వరకే డివైడర్ సెంటర్ లైట్లను వేయడం సరికాదన్నారు.పేద ప్రజలు రోడ్డు వెడల్పు అయ్యి డివైడర్, సెంటర్ లైట్లు వస్తే మా ఇండ్లకు విలువ పెరుగుతుంది. అని స్వచంధంగా రోడ్డు వెడల్పు కు సహకరించినారు అని వారు అన్నారు.ఇప్పటికైనా నెహ్రూ సెంటర్ నుండి మంగళి కాలనీ వరకు డివైడర్, సెంటర్ లైట్లను వేయాలనివారు డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లిపార్టీ పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమానాయక్, ఇల్లుటూరి లాలయ్య, మందుల మహేందర్, ఎర్ర శ్రీనివాస్, ఇస్తారీ, శ్యామల వెంకన్న, తోల్లా బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం (ములుగు) జనవరి 03 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈజిఎంఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా తేదీ. 07.01.2025 న పి ఎస్ ఆర్. గార్డెన్స్ సోమలగడ్డ క్రాస్ రోడ్ చల్వాయి గోవిందరావుపేట మండలం ములుగు జిల్లా నందు అర్హత ఆసక్తి గల యువతకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ యొక్క మెగా జాబ్ మేళా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేప్రారంభోత్సవం చేసి జిల్లాలో గల నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీల నందు నేరుగా ఉద్యోగాలు కల్పిస్తూ మరియు 30 రోజులు శిక్షణ ఇస్తూ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు ములుగు మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్లు అనగా ఐటీ సెక్టర్, నెట్వర్క్ ఇంజనీర్, బ్యాంకింగ్ సెక్టార్ ,ఫార్మసీ మెకానికల్ ఇంజనీర్, నెట్వర్క్ ఇంజనీర్, క్వాలిటీ ఇంజనీర్, క్వాలిటీ మెకానికల్ ఇంజనీర్, అసెంబ్లీ ఆపరేటర్ఎం. ఐ .ఎస్. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ ఇంటర్న్షిప్, ఆడిట్ అసిస్టెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మిషన్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ టెలికాలర్, కస్టమర్ సేల్స్, సెక్యూరిటీ గార్డ్, సేల్స్ ఆఫీసర్, స్కాన్ కోడ్ అసిస్టెంట్, డెలివరీ బాయ్స్ మొదలగు సుమారు 15000 ఉద్యోగాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ద్వారా ఈ యొక్క ఖాళీలను భర్తీ చేయుటకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారనీ ఈ అవకాశాన్ని జిల్లా లోని నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**
**- జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 03 నిజం న్యూస్ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైద్య అధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని బాలవికాస కార్యాలయంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు.దోమలు నీటి నిల్వల్లో వృద్ధి చెందుతాయని,దోమల నియంత్రణతో వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంతోపాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఆరోగ్య నియమాలను ప్రతిఒక్కరూ పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో 150 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంఎల్ హెచ్ పి సిరి, సూపర్వైజర్లు సుదర్శన్, ఆచార్యులు, ఏఎన్ఎం ఝాన్సీ, జనవికాస సంస్థ మండల కోఆర్డినేటర్లు గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, ఆశా కార్యకర్తలు జ్యోతి,లలిత,పద్మ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

మహాదేవపూర్ (భూపాలపల్లి) జనవరి 03 (నిజం చెపుతాం)మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల లో మహాత్మా జ్యోతి బా పూలే సతీమణి, సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3వ తేదీని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాల సూరారం. మరియు జిల్లా పరిషత్, మండల పరిషత్ అంబటిపల్లి. ప్రభుత్వ పాఠశాలల లో సావిత్రిబాయి పూలే గారి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే గారి జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, అదేవిధంగా ఆమె యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వారిని సాల్వతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రిబాయి పూలే 149 వ జయంతి వేడుకలు

**- డైరెక్టర్ చింతల నరేందర్, ప్రిన్సిపల్ జుబేధ హుస్సేన్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జనవరి 3(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణం లో ఉన్న డఫ్ఫోడిల్స్ పాఠశాల లో ఘనంగా సావిత్రిబాయి పూలే 149 వ జయంతి వేడుకలు జరిగాయి. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ చింతల నరేందర్,ప్రిన్సిపాల్ పాల్గొని మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయురాలందరికీ మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సావిత్రిబాయి పూలే సాధించిన విజయాలను నెంబరు వేసుకుంటూ సమాజంలో మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించగలరని చాటి చెప్పిన గొప్ప సామాజిక సంఘ సేవకురాలని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూల జన్మదిన మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షనీయమని ఈ ప్రకటన మహిళ ఉపాధ్యాయురాలందరినీ గొప్పగా సన్మానించినట్లేనని తెలియజేశారు. దళిత బహుజన స్రి జనొార్ధారణకు మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.అలాగే మ్యాజిక్ షో నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు



విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది

# సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారాన్ని అందుకున్న గోలివాడ చంద్రకళ




నిజం చెపుతా%శీ%. రామగుండం జనవరి 3. శుక్రవారం హైదరాబాద్ నగరంలోని, రవీంద్రభారతి నందు శ్రీమతి సావిత్రి బాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలు బీసీ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో.. ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి సీతక్క,తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సావిత్రీ బాయి పూలే చేఅఇన సేవలనుగుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతి రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా.. తెలంగాణ రాష్ట్ర ప్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రతిభ పురస్కారాల కమిటీ చైర్మన్ మణి మంజరి చేతుల మీదుగా మహిళలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా కార్మిక క్షేత్రమైన రామగుండం నియోజకవర్గంలో మహిళా సాధికారత, మహిళ అభ్యుదయం కోసం కృషి చేస్తున్న గోలివాడ చంద్రకళను ప్రత్యేకంగా అభినందించి, చంద్రకళ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శాలువాతో సత్కరించి, మెమొంటోను అందజేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతి జ్ఞాన దినోత్సవం




**- జ్ఞాన ఖడ్గధారణ కార్యక్రమములో పాల్గొని జ్ఞానకడ్గ అలంకరణ చేయించుకున్న లిభూక్య జంపన్న కూతురు షణ్ముఖప్రియ కుమారుడు నిద్విత్ రాథోడ్.**

ఏటూరునాగారం(ములుగు) 03 జనవరి నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జనవరి మూడవ 3న చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి జ్ఞాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వేరో కుటుంబాలకు చెందిన బాల బాలికలకుచిన్నారులకు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ చేతులమీదుగా అత్యున్నత మహోన్నతమైన స్వేరోధర్మఆచారప్రకారంకార్యక్రమానికి స్వేరోకుటుంబ లందరూ కూడా ఆన్లైన్ ద్వారా వాట్సాప్ ద్వారా తమ కుటుంబాల పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి

**- జ్ఞాన ఖడ్గధారణ ..**

స్వేరో కుటుంబాలకు చెందిన 9 నుండి 13 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలకు స్వేరోధర్మ ప్రకారం జ్ఞాన ఖడ్గ ధారణ కార్యక్రమం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా జరుగును.

**స్వేరో అక్షరాభ్యాసం...**

స్వేరో కుటుంబాల చిన్నారులకు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చే అక్షరాభ్యాసం చేయబడును .

**? స్వేరో నామకరణాలు ..**

స్వేరో కుటుంబానికి చెందిన చిన్నారి బాలబాలికలకు స్వేరో పేర్లు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చే నామకరణం చేయబడును.

# విద్యార్థులను పశువుల్లా బాదుతున్న భాష్యం



**- పాఠశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

ఆదోని జనవరి 03 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణములో ఉన్నటువంటి భాష్యం పాఠశాల ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లాసహాయకార్యదర్శి యు.దస్తగిరి జిల్లా సమితి సభ్యుడు బసాపురం లింగప్ప మాట్లాడుతూ పాఠశాల నందు ప్రాధానోపాధ్యాయులు గా పని చేస్తున్నటువంటి శిరీష నిన్నటి రోజున విద్యార్థులను కట్టెతో పశువును బాదినట్టు బాధింది అని వారు తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు వచ్చి ప్రశ్నించగా యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ మీ విద్యార్థుల కోసమే కదా మీ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనే కదా అని మైండ్ వాష్ చేస్తున్నారు అని వారు తెలిపారు. ఇది కేవలం విద్యా అధికారుల లోపమే అని వారు ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల ముడుపుల మాయలో ఉన్నారు అని వారు అన్నారు.కావున ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి పాఠశాలను సీజ్ చేసి యాజమాన్యంపై క్రిములు కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వీర హుసేని రవి బన్నీ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 5, 6, 7, 8 తేదీల్లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు..





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 3: -.ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడ నగరంలో పిఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం ద్వారానే సమాజంలో సమానత్వ భావనను అభివృద్ధి చేయగలమని తెలిపారు. యుటిఎఫ్ స్థాపించిన 50 ఏళ్లలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం కృషి చేసిందని, ఎన్నో పోరాటాలను చేసి ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పెంపొందించడానికి కృషి చేసిందని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడం పక్షాన యుటిఎఫ్ నిలబడిందన్నారు.1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాజ్యాంగ ధర్మాన్ని ఉపాధ్యాయులు పాటించాలని, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని విద్యార్థులకు నేర్పాలని తెలిపారు. అందుకని ఈ రాష్ట్ర మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం నినాదంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని వెంకటేశ్వర్లు తెలియజేశారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జనవరి 5న సీఎం నారా చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభమవుతాయని, వేలాదిగా ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శులు రెడ్డి మోహన రావు, ఎన్ అరుణ కుమారి, ఎస్ కిషోర్ కుమార్, టి అన్నారాంలు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తవుతుందని,12వ పిఆర్సి కమిషన్ ఇంతవరకు నియమించలేదని తెలిపారు. తక్షణం 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు హాజరవుతారని, విద్యారంగం మీద వారి యొక్క అభిప్రాయాలు తెలియజేస్తారని తెలిపారు. సాంస్కృతిక సదస్సు, మహిళా సదస్సు, ఉద్యమ సదస్సుల్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా యుటిఎఫ్ నడక మీద, అది చేసిన పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం చేయవలసిన కర్తవ్యాలను ఉపాధ్యాయుల విద్యార్థుల హక్కుల్ని కాపాడడం కోసం చేయాల్సిన పోరాటాలను రూపొందించుకుంటామని తెలియజేశారు. ఈ విద్యా సదస్సులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వివిధ శాఖల రాష్ట్ర మంత్రులు , జిల్లాలో శాసన సభ్యులు, విద్యారంగ శ్రేయోభిలాషులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలు విజయవంతంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం స్వర్ణోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నాగేశ్వరరావు, టి.రవి చక్రవర్తి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. టీవీ సుబ్బారావు, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎంవి సాయిరాం, జిల్లా కార్యదర్శులు సిహెచ్. సూరిబాబు, టి. సీతారాం, బి. నూకరాజు, వివి రమణ, ఎన్. గోవిందరాజులు, ఆర్. జయప్రకాష్, పి. రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో గాయపడి, కాకినాడ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిర్లంపూడి కానిస్టేబుల్ లోవరాజు

**- పరామర్శించిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపిఎస్...**

**- ప్రాణాలకు తెగించి విధి నిర్వహణ చేసిన కానిస్టేబుల్ లోవరాజును అభినందించిన కాకినాడ జిల్లా ఎస్పీ.**

కాకినాడ జిల్లా కిర్లంపూడి నిజం బ్యూరో( రామరాజు) జనవరి 3 :- కానిస్టేబుల్ పై దుర్మార్గంగా కారు నడిపి హత్యాయత్నం చేయ బోయిన ముద్దాయి పైన అతనితోపాటు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మరో ముగ్గురుని నిన్న అరెస్టు చేయటం జరిగింది. ఈరోజు న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టనున్నాము. ముద్దాయిలు 4 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు.ది.31.12.2024 వ తేది అర్ధరాత్రి జగ్గంపేట సిఐ., కిర్లంపూడి ఎస్సైలు తమ సిబ్బందితో కిర్లంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని %చీన% 16 పై కృష్ణవరం గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద గంజాయి స్మగ్లర్లు గంజాయి రవాణా చేస్తున్నారనే సమాచారం పై వాహనములు తనిఖీ చేయుచుండగా, కారు నడుపుతున్న వ్యక్తి కారును ఆపినట్లుగా ఆపి, వేగముగా కానిస్టేబుల్ లోవరాజును గుద్దుకొని వెళ్లిపోవడం జరిగినది.ఈ సంఘటనలో %ళాజ% లోవరాజుకు తల పైన, నడుముపైన గాయములు అయినవి.అతనిని వెంటనే జగ్గంపేట ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి, తదుపరి చికిత్స నిమిత్తం కాకినాడలోని మెడికవర్ ఆసుపత్రి నందు చేర్చడం జరిగినది. మెడికవర్ హాస్పిటల్లో లోవరాజు కుడిచెవికి తగిలిన గాయానికి ప్లాస్టిక్ సర్జరీ చేయించడం జరిగింది. వెన్నుముకకు సంబంధించిన వైద్యము జరుగుచున్నది. కాకినాడ జిల్లా ఎస్పీ గారు గాయపడిన లోవరాజును పరామర్శించడం జరిగినది.%ళాజ% శ్రీ లోవరాజు భార్య, కుటుంబ సభ్యులకు ఎస్పీ గారు ధైర్యం చెప్పి అతని వైద్యానికి అయ్యే ఖర్చు అంతా పోలీస్ శాఖ భరిస్తుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. లోవరాజు ధైర్యంతో ప్రాణాలకు తెగించి చేసిన విధి నిర్వహణ సాహసోపేతమైనదని పోలీస్ శాఖ ప్రభుత్వం అతనికి బాసటగా ఉంటుందని, అత్యుత్తమ వైద్యం అందిస్తుందని, పోలీస్ శాఖ ద్వారా అతని కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేశారు.ధైర్య సాహసాలతో ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కానిస్టేబుల్ లోవరాజుకు వైద్య చికిత్స చేయుచున్న న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ చందు, క్రిటికల్ కేర్ డాక్టర్ జగదీష్ మరియు మెడీకవర్ ఆసుపత్రి సీఈవో శ్రీ ఎం. సుధాకర్ రావు లను కలిసి లోవరాజు ఆరోగ్యంపై వివరాలు అడిగి



తెలుసుకున్నారుఈ సంఘటనపై కారు నడిపిన వ్యక్తి పైన గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మరో ముగ్గురు వ్యక్తుల పైన హత్యయత్నం గంజాయిస్ స్మగ్లింగ్ కేసులు నమోదు చేసి నిన్న మధ్యాహ్నం అరెస్ట్ చేసినట్లుగా, ముద్దాయిలను ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

# మద్యం ఆదాయంలో 10% డ్రగ్ డీ-అడిక్షన్ - కౌన్సిలింగ్ కేంద్రాలకు వెచ్చించాలి. ..

**- ప్రజావైద్యుడునక్కాసూర్యనారాయణ దీక్షకు మద్దతిచ్చిన పౌర సంక్షేమ సంఘం.**

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) జనవరి 3 : పిఠాపురం,కాకినాడ జిల్లా రాష్ట్రంలోమద్యం కొనుగోళ్ల అమ్మకాలు సేవించేవారు ఎక్కువై నట్లుగా ఎక్సైజ్ శాఖ ప్రకటించిన గణాంకాల ద్వారా వెల్లడవుతోంద ని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. 10సంవత్సరాల బాలురకు మద్యం మత్తు పదార్థాలు అందుతున్నదుస్థితి ఎక్కువయ్యిందన్నారు.నూతన సంవత్సరం రోజున రూ.200కోట్ల మద్యం సేవించిన ఆంధ్ర పౌరుల తీరుపై కలత చెందిన మద్యపాన వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ జనవిజ్ఞాన వేదిక ప్రతినిధి పేద ప్రజల వైద్యుడు నక్కా సూర్యనారాయణపిఠా పురం ఎంఆర్ వో కార్యాలయం వద్ద నిరాహారదీక్షచేయడం మద్యపానవిమోచనంఆశించే ఆలోచనలకు కల్పించే ఆశయ మన్నారు. సూర్యనారా యణతో బాటుగా దీక్షలు చేపట్టిన మహిళలను నాయకులను అభినందించారు. మద్యం దుకాణాల వద్ద లూజు విక్రయాలు మద్యపాన సేవనం జరగకుండా




కఠిన నిర్ణయాల అమలు జరగాలన్నారు. బాలలకు మద్యం అమ్మకాలు సరఫరా అందుబాటులో లేకుండా చూడాలన్నా రు. మద్యం అమ్మకాల్లో పది శాతం నిధులు వెచ్చించి మద్య విమోచనం కల్పించే డ్రగ్ డీ-అడిక్షన్ అండ్ కౌన్సిలింగ్ కేంద్రాలు ప్రతి మండలంలో నెలకొల్పేలా మంత్రివర్గం నిర్ణయాలు తీసుకోవాల న్నారు. మద్యం బ్రాండ్ కంపెనీల పేరిట మంచినీరు బాటిల్స్ అమ్మకాలు పూర్తిగా నిషేధం చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రసార ప్రచార ప్రకటనల్లో వాణిజ్య ప్రకటనలకు అనుమతులు ఇవ్వడం మంచి విధానం కాద న్నారు. ఇటువంటి ప్రకటనలు యువకుల ను మద్యపానం వైపు దృష్టి మళ్లిస్తున్న దుస్థితి వుందన్నారు. సచివాలయం స్థాయి నుండి మద్య పాన విమోచన కమిటీలు ఏర్పాటుచేసి మద్యపాన సేవనం రుగ్మతలు రూపుమాపే సంస్కరణలు అమలు చేయకుంటే రాబోయే భవిష్యత్ తరం 30ఏళ్ల కే మద్యం మత్తు రుగ్మతల అనారోగ్యా లతో మరణించే ప్రమాదం వుందన్న జాతీయ అంతర్జాతీయ సర్వే రిపోర్టులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. డాక్టర్ పి ఎన్ రాజు నయన బాబు కామగిరి తలుపులమ్మ కోనేటి రాజు గుబ్బల రాజు ఎం అమృత సతీష్ పావని వేమగిరి రమేష్ ఏసయ్య చిన్నారి భవాని మరియమ్మ పౌర సంఘం సభ్యుడు పులి సతీష్ పాల్గొన్నారు (ఫోటో) 3.1.2024 పిఠాపురంలో నక్కాసూర్యనారాయణ దీక్షకు మద్దతు తెలిపిన పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు

# ఎంఎస్ఎంఈ, కౌలు రైతులు, పీఎంఈజీపీ, విశ్వకర్మ యోజన పథకాల అర్హులందరికీ బ్యాంకర్లు సకాలంలో రుణాల మంజూరు చేయాలి

**- డీసీసీ, డీఎల్ఆర్సీ కమిటీ నిర్ణయించింది**

కాకినాడ, జనవరి 3 (నిజం ప్రతినిధి): శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో డీసీసీ, డీఎల్ఆర్సీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, పరిశ్రమలు, జౌళి, మెప్మా ఇతర శాఖల అధికారులు, బ్యాంకర్లు హాజరయ్యారు. శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో సాంప్రదాయ కుల వృత్తిదారులు హస్త కళాకారులు తమ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని శసన మండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ అన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 15 వేలు మంది స్టేజ్-2 శిక్షణ పూర్తిచేసుకున్నారని, మార్కెట్ లింకేజ్ సపోర్ట్, స్కిల్ ట్రైనింగ్, నిర్దిష్ట ట్రేడ్లలో నిమగ్నమైన చేతివృత్తుల వారికి డిజిటల్ లావాదేవీలు వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆమె అధికారులకు సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో బ్యాంకు వారిగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రైతులు రబీ సీజన్ లో అవసరమైన విత్తనాలు మందులు ఎరువులు కొనుగోలు నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు బ్యాంకర్లు చొరవ చూపి రైతులకు, కౌలు రైతులకు రుణాల మంజూరు చేయలన్నారు. అదేవిధంగా జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలైన పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి



పరిశ్రమపై ఆధారపడినవారికి కూడా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరం 26,916 సంఘాలకు రుణాలుగా 17,29.46 కోట్ల అందించాల్సి ఉండగా ఇప్పటివరకు 11,558 సంఘాలకు 759.94 కోట్లు మాత్రమే లక్ష్యాన్ని సాధించారని మిగిలిన వాళ్లకు కూడా రుణాలు అందించాలని ఆయన సూచించారు. జిల్లాలోని టిడ్కో గృహాలకు సంబంధించిన రుణాలు గ్రౌండింగ్ చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అన్నిటిని త్వరితగతిన గ్రౌండ్ పనులు పూర్తి చేయాలని డీఆర్వో బ్యాంకర్లకు సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్పీసీఎల్ మ్యాపింగ్ ప్రక్రియపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సీహెచ్ఎస్వీ.ప్రసాద్, నాబార్డ్ ఏజీఎం వై.సోమునాయుడు, ఆర్బిఐఎల్డీవో పీ.పూర్ణిమా, యుబీఐ కన్వీనర్



కె.సాయిమనోహర్, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీసీసీబీ సీఈవో ఆర్.వీ.నరసింహరావు, జౌళి శాఖ ఏడీ కె.పెద్దిరాజు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారు రైతులకు ఓఎన్జిసి నష్టపరిహారం చెల్లించింది...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 3:- ..మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ద్వారా నష్టపోయిన రైతులకు ఈరోజు 23,450 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 63,250 రూపాయల చొప్పున మొత్తం 148 కోట్ల 37 లక్షల 18,500 రూపాయల నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పసు సమర్ధత, మత్స్య శాఖ మంత్రివర్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు.శుక్రవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , కాకినాడ జిల్లాలోని మత్స్యకారులు ఓఎన్జిసి పైప్ లైన్ వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం ఓఎన్జిసి సంస్థ నుండి చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు . మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో సుమారు 950 కిలోమీటర్ల కోస్టల్ ప్రాంతం ఉందని ఆ ప్రాంతంలో అనువైనచోట్ల ఆర్బర్లు, జెట్టీలు, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సహాయాన్ని పదివేల రూపాయల నుండి 20 వేల రూపాయలకు పెంచడం జరిగిందని అది ఏప్రిల్ ఒకటో తారీఖున అర్హుల ఖాతాల్లోకి 20 వేల రూపాయలు చోప్పిన జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించిందని 12 న్నారలక్షల కోట్లు అప్పుచేసి రెండున్నర లక్షల కోట్లు డి బి టి ద్వారా ప్రజలకు వేయడం జరిగిందని మిగిలిన 10 లక్షల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం అన్ని అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 3, 000 రూపాయల ఉన్న వృద్ధాప్య పెన్షన్ 4, 000 రూపాయలకు పెంచడం జరిగిందని, కొంతమంది అర్హులైన పెన్షన్ దారులకు రావడంలేదని అంటున్నారని వారందరికీ మూడు నెలల్లో పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వానికి కులం లేదు, మతం లేదు , అర్హత ఉన్న అందరికీ కూడా అన్ని పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు . ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని, సంపూర్ణ మద్యనిషేధం అమలు చేస్తామని అమలు చేయలేదని ఆయన తెలిపారు. పాఠశాలలు తెరిచే నాటికి ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం కింద పదిహేను వేల రూపాయలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి కింద 2,200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ఈ ప్రభుత్వానికి తల్లికి వందనం క్రింద 8,500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో 2014 -19 లో మత్స్యకారులను అన్ని విధాల ఆదుకునేందుకు వలలు, బోట్లు, ఇంజన్లు, 70 శాతం సబ్సిడీపై అందించడం జరిగిందని ఆయన అన్నారు. మరల కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. వచ్చే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 8వ తేదీన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ విశాఖపట్నం కు వస్తున్నారని ఆరోజు అనేక పరిశ్రమలకు శంకుస్థాపన చేయడంతో పాటు రైల్వే జోనుకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుతాదని ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో రైల్వే జోన్ కు స్థలం కూడా కేటాయించలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రం 2047 నాటికి సంపూర్ణ అభివృద్ధి చెందేందుకు స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ను రూపొందించి దాని ప్రకారం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్సైజ్ , గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అత్యధిక స్థానాలు గెలిపించినందుకు ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి 20,878 మందికి 63,250 రూపాయల చొప్పున 132, కోట్ల 5 లక్షల 33 వేల 500 రూపాయలు, అదేవిధంగా పి. గన్నవరం, కొత్తపేట , మండపేట, రామచంద్రపురం 69,మందికి సుమారుగా 16 కోట్ల రూపాయలు , మొత్తం 23, 458 మందికి 148 కోట్ల 38 లక్షల రూపాయలు మత్స్యకారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మత్స్యవృత్తి చేస్తూ జీవనోపాధి కోల్పోయిన వారికి ఓఎన్జిసి ఇచ్చే నష్టపరిహారం గత టిడిపి ప్రభుత్వంలో పోరాడి సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో మత్స్యకారులకు 70 శాతం సబ్సిడీతో బోట్లు, వలలు, ఇంజన్లు, మోటార్ సైకిల్ లు తదితర వాటిని అందించడం జరిగిందని ఇప్పుడు వాటిని మరల అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మత్స్యకారులందరికీ ఈ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన దగ్గర నుండి తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన ఏకైక వర్గం మత్స్యకారులని ఆయన తెలిపారు. మత్స్యకారులకు ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు అందించడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో వేట నిషేధ సమయంలో బియ్యం అవి ఇచ్చి ఊరుకునేవారు ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే ప్రతి వ్యక్తికి 4,000 చొప్పున భృతి మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఇచ్చే సబ్సిడీలు అన్ని నిలుపుదల చేయడం జరిగింది. గత తెలుగు దేశం ప్రభుత్వం వలలు బోట్లు ఇంజన్లు ఇచ్చాము ఇప్పుడు మరలా మన ప్రభుత్వం వచ్చింది రాబోయే కాలంలో అవన్నీ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేవారు 50సంవత్సరాలకు ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో 50 సంవత్సరాలకే వారికి పెన్షన్ ఇచ్చిన ఘనత




మన ముఖ్యమంత్రి గారి దేనని ఆయన అన్నారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) మాట్లాడుతూ గతంలో అగ్నికుల క్షత్రియులకు రెండు నెలలు భృతి ఇచ్చి తర్వాత ఆపేసారని , ఎన్నికల ముందు గత ప్రభుత్వం ఓఎన్జిసి నుండి నష్టపరహారం రాదని దుష్ప్రచారం చేసిందని ఆయన అన్నారు. ఐదు నెలల 15 రోజుల కాలానికి 148 కోట్ల 37 లక్షల 18,500 ఈరోజు ఐదు నియోజకవర్గాల ప్రజల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 2014కి ముందు జి ఎస్ పి ఎల్ గేటు దగ్గర అందరూ ధర్నాకు దిగినట్లయితే వివిధ పార్టీలు నాయకులు వెళ్లి ధర్నాలో పాల్గొన్నారని అప్పుడు ఆ సంస్థ నష్ట పరిహారం చెల్లించేందుకు అంగీకరించిందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వంలో మత్స్యకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు . సబ్సిడీ రుణాలు, వలలు, పనిముట్లు, అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 1000 కిలోమీటర్ల వరకు కోస్టల్ ప్రాంతం ఉందని దీన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని ఆయన తెలిపారు.తీర ప్రాంతంలో అందరూ వెనుకబడినవా వారే ఉంటారని వారి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి చెందేందుకు మత్స్యకారుల అవసరాలు సమస్యలు తీర్చేందుకు ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, తీర ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించేవారు ఎవరైనా నష్టపరిహారం అందించాలని ఆయన అన్నారు. పాండిచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో జి ఎస్ పి ఎల్ ఎదురుగా మత్స్యకారులు పోరాటం చేశారని ఆయన తెలిపారు .ఆ పోరాట ఫలితంగా నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆనాటి పోరాటంలో వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు కలిసి జీఎస్ పి ఎల్ వారితో దపతపాలుగా చర్చించి నష్టపరిహారం వచ్చే విధంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. 2022 జనవరిలో దానిని మరల నష్ట పరిహారం పెంపునకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని దాన్ని ప్రకారం నష్టపరిహారం మత్స్యకారులకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. మత్స్యకారులు అందరకు కూడా నష్టపరిహారం అందడం లేదని ఆయన అన్నారు. నవంబర్ 22వ తేదీన రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కలిసి మత్స్యకారులు అందరకూ నష్టపరహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులలోని ఉన్న 14 ఉప కులాల వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరామని ఆయన తెలిపారు. తీర ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేవారు ఆయా పరిశ్రమంలో తీరప్రాంత గ్రామ ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ , పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు , మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మత్స్య శాఖ కమిషనర్ టి డోలా శంకర్, కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల ( నిజం చెపుతా) బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్నం నందు మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులచే రూపొందించబడిన వివిధ వినూత్న పరికరాలు తయారీ ,వారిని ఆ విధంగా తయారు చేసిన ఉపాధ్యాయులకు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలు గా ఎదగాలని విద్యార్థులు మీరు అనుకున్న రంగంలో ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే తప్పకుండా విజయం సాధిస్తారని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు, ప్రోగ్రాం కి విచ్చేసిన తల్లిదండ్రులకు నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## రేషన్ డీలర్ల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు సిద్ధం చేయండి







### - ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని జనవరి03 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )రేషన్ డీలర్ల రాత పరీక్షకు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఉన్న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జనవరి 5వ తేదీన జరిగే రేషన్ డీలర్ల రాత పరీక్షకు సంబంధించిన పరీక్ష కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని డివిజన్లో 78 డీలర్ల నియామకం కొరకు 512 మంది దరఖాస్తు చేసుకోగా వీటిలో సరైన పత్రాలు లేనందున 45 దరఖాస్తులను రిజెక్ట్ చేయగా 467 దరఖాస్తులకు హాల్ టికెట్ మంజూరు చేయడం జరిగింది అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత మండల తాహశీల్దార్ కార్యాలయంలో హాల్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జనవరి 5వ తేదీన డీలర్ పరీక్ష ఉదయం 10.00 నుండి 11.30 వరకు నిర్వహించడం జరుగుతుందని. పరీక్షకుహాజరయ్యేవారు 9.30 లోపు పరీక్ష కేంద్రంలో ఉండాలన్నారు. పరీక్షకు ఒరిజినల్ హాల్ టికెట్ మరియు ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలైన గడియారం, క్యాలిక్యులేటర్, మొబైల్ ఫోన్స్ అనుమతి లేదన్నారు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి 1:5 నిష్పత్తి ప్రకారం ఇంటర్వ్యూ జనవరి 6వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున డీలర్ పరీక్ష రాసే అభ్యర్థులు పై తెలుపబడిన నిబంధనలు పాటించాలని సబ్ కలెక్టర్ సూచించారు.లిఈ కార్యక్రమంలో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ ఉప తాసిల్దార్ వలి భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఖాసీం, విఆర్వో రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న :- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 3 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంగ్రామంలో శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరా స్వామి వారి బ్రాహ్మోత్సవాలు చివర రోజైన గురువారం నాడు అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీ మతి ఆదిలక్ష్మి దంపతులు ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి కీ పట్టు వస్త్రాలు,పళ్లు పూలు అందజేసి, స్వామివారి తెప్పోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా స్వామి వారి పవలింపు సేవాలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి దంపతులును శాలువా తో సత్కారించి స్వామి చిత్ర పటాన్ని అందచేశారు ఈ కార్యక్రమం లో గ్రామం లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు..





## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలె జయంతి..

### - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జనవరీ 03 ( నిజం చెపుతాం ) : - సావిత్రిబాయి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీ ఎంపిపిఎస్ పాఠశాలలో సామాజిక ఉద్యమకారిణి సావిత్రిభాయి పూలె జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు కార్పొరేటర్ శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలె ఆశయాల సాధనకు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించారని, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు జీవితాన్ని అర్పించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా వారిలో నైపుణ్యాల వృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని ఆమె త్యాగానికి, కృషికి గుర్తింపుగా రాష్ట్రవ్యాప్తంగా సీఎం ఆదేశాల మేరకు మహిళా టీచర్లు సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ఏటా జరుపుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి కాలనీ మదర్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి, కేంద్ర సాహిత్య పురస్కార అవార్డు గ్రహిత ప్రొఫెసర్ పసునూరి రవీందర్, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, ఎంపిపిఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, దేవదాస్, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, మాధవి, విజయ, మహేశ్వరి, మల్లికాంబ, పూజిత, మరియు వేణు, గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, షఫీ, ఎం కొండల్ రెడ్డి,



కుమార్, ప్రవీణ్, రమణ రెడ్డి, నరసింహ, తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

## బోరబండ నివాసితులు సావిత్రిబాయి పూలే 194వ జయంతి

జూబ్లీహిల్స్ జనవరి 03 డిసెంబర్ 12(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని బోరబండలోని సైట్-2లోని కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు బోరబండ కార్పొరేటర్ మహ్మద్ బాబా ఫసియుద్దీన్ జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సతిమని హబీబా సుల్తాన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో శివకుమార్ గుప్తా చెట్టి దేవేందర్ బాల్ రాజ్ గౌడ్ కాసుల మహేష్ గౌడ్ మహేందర్ గౌడ్ శ్రవణ్ నరేష్ కవిత కృష్ణవేణితోపాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు సావిత్రీబాయి పూలే జనవరి 3, 1831లో జన్మించారు భారతదేశంలో కుల లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ఒక మార్గదర్శక విద్యావేత్త సంఘ సంస్కర్త ఆమె భర్త జ్యోతిరావ్ ఫూలేతో కలిసి బాలికల కోసం అనేక పాఠశాలలను స్థాపించారు మహిళల విద్య సాధికారతను



ప్రోత్సహించడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు ఈ వేడుక భారతీయ సమాజానికి సావిత్రీబాయి పూలే చేసిన విశేషమైన సేవలను విద్య సామాజిక న్యాయం యొక్క ఛాంపియన్గా ఆమె శాశ్వతమైన వారసత్వాన్ని గుర్తుచేసింది.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన స్టాలిన్ నగర్ నాయకులు..

శేరిలింగంపల్లి, జనవరీ 03 ( నిజం చెపుతాం ) : - నూతన సంవత్సరము సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కి మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ. శంకర్ గౌడ్, కె. ప్రభాకర్ గౌడ్, ఎన్. కవిత లు వారిని కలసి శాలువా తో సత్కరించి నూతన సంవత్సర శు భాకాంక్షలుతెలియజేశారు..




## కార్పొరేటర్ సిఎన్ రెడ్డి జోక్యంతో రహమత్ నగర్ ఇందిరమ్మ ఇంటి సర్వే ఊపందుకుంది

జూబ్లీహిల్స్ జనవరి 03 డిసెంబర్ 12(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో రహమత్ నగర్ లో క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్లకు సర్వే నిర్వహించారు సొంత ఇళ్లు లేని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే సర్వే లక్ష్యం సర్వే సందర్భంగా సీఎన్ రెడ్డి కార్మికనగర్ పరిధిలోని రహమత్ నగర్ డివిజన్లో పర్యటించి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ సిబ్బందిని ఆదేశించారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనాలు అర్హులైన వ్యక్తులకు చేరేలా చూసేందుకు అవసరమైన వారికి ఇళ్లు అందించడం ప్రాధాన్యతను ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు సర్వేలో పాల్గొని స్థానికులతో మమేకమై వారి ఇళ్ల అవసరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తన నియోజకవర్గాల గృహ సమస్యలను పరిష్కరించడంలో వారు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా చేయడంలో నిబద్ధతను ప్రదర్శిస్తుంది.



# కోదాడలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం అభినందనీయం

## - రేస్ కళాశాల బ్రోచర్ విడుదల చేసిన ప్రభుత్వ న్యాయవాది, సుధాకర్-



కోదాడ, జనవరి 03(నిజం చెపుతాం)ఐఐటి చదువులకై గతంలో హైదరాబాద్ విజయవాడ ప్రాంతాలకు తరలి వెళ్లే వారిని అక్కడ ఆర్థికంగా ఇబ్బందులు పడి అనేకమంది చదువు మధ్యలో వదిలేసుకోవాల్సి వచ్చిందని, ఈ తరుణంలో కోదాడ పట్టణంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రేస్ కళాశాలను స్థాపించడం నిజంగా అభినందనీయమని ప్రభుత్వ న్యాయవాది కొమరబండ గ్రామవాసి సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్వగృహంలో రేస్ కళాశాల బ్రోచర్ ను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను తక్కువ ఫీజుకు అందించడం నిజంగా అభినందించాల్సిన విషయం అన్నారు. గతంతో పోలిస్తే చాలా వరకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడలోని రేస్ కళాశాల చదివిందుకు సిద్ధమవుతున్నారన్నారు. జాతీయస్థాయిలో ర్యాంకుల సాధిస్తున్న రేస్ కళాశాల భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి మధు ఉన్నారు.

# సామాజిక ఉద్యమకారుని సావిత్రి పూలే 194వ జయంతి

మహిళ అక్కులే మానవ హక్కులను తొలిసారిగా వినందించినది సావిత్రిభాయ్పూలే కుల వ్యవస్థకు పితృ సౌమ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చనిపోయిన అభ్యుదవాది ఆమె కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయులుగా పాఠశాలను ప్రారంభించిన దీశాలి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది మహిళా శిరోముండ నానికి వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ వ్యతిరేకి భర్త పూలే స్థితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెలియలేపిన సంస్కరణ వాది భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య దెబ్బ పెట్టిన తొలి సంఘటన ఇదే సావిత్రి పూలే (3 జనవరి 1831 నా జన్మించి 10మార్చి 1897 నా మరణించింది ) గొప్ప సంఘసంస్కర్త నిన్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావుపూలే భార్య ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి ఒకటిన పూణేలో మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు కుల వ్యవస్థకు పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తన సామాజిక బాధ్యతగా ఈ దంపతులు విశ్వసించారు, నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పణంగా పెట్టి సమాజంలోని కులతత్వం పురుషాధిక్యత ధోరణులకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాటం చేశారు, చాలా మందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలేభార్య గా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో దయాగ్గం అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారు ఏమి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంలో బంధుత్వం ఉంది బంధువులు నిజామాబాద్ జిల్లాలో బోధన్ నాందేడ్ కొండలవాడి ప్రాంతంలో అదిలాబాద్ ప్రాంతపు చుట్టుపక్కల మున్నూరు కాపులు వీరికి చుట్టాలు,, ఆమె 9వ డేటా 12 ఏళ్ల జ్యోతిరావు పూలేను 1840లో వివాహ మాడారు నిరక్షరాస్యులుగా ఉన్న ఆమె భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు భక్త ప్రహ్లాద ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయినారు హమ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది పద్ధతి వందల నలభై ఎనిమిదిలో భర్త జ్యోతి రావు తో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారు, ఆ పాఠశాల నడపడం ఉన్నత అగ్రవర్ణాలకు నచ్చలేదు దీంతో ఆమెపై వేధింపులకు భౌతిక దాడులకు పూనుకున్నారు పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద జల్లడం రాళ్లు విసలడం అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు బురదతో బలినమైన చేరను పాఠశాలకు వెళ్లిన తర్వాత మార్చుకొని మరలా వచ్చేటప్పుడు బురదచేయడం కట్టుకొని వచ్చేవారు ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా నిర్వహిస్తున్నారు అని చెప్పేవారు ఆమె సాధించిన విద్య ఉద్యమానికి తక్కువ సమయంలోనే సహకారము గుర్తింపును లభించాయి ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడీ గా కేటాయించాడు, కొంతమంది పుస్తకాలు సేకరించారు మరో విట్టల్ వాల్ మేకర్ జియోరావు వంటి ప్రముఖుల్లో పాఠశాల నిర్వహణకు సహకరించారు 1851 మరో పాఠశాలను ప్రారంభించారు ఉపాధ్యాయురాలు గా అట్టడుగు వర్గాలు మహిళలకు చదువు లాంటి హక్కులు నిరాకరింపబడడం దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను సనాతన సంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను దిక్కరించి భారత దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలను ప్రారంభించి 12 మే 1848లో దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైన మడమతిప్పని దేశాలు ఆమె కేవలం నాలుగు సంవత్సరాల లోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు దళితుల స్త్రీల విద్య వ్యాప్తికి కృషి ప్రారంభించడానికి ఆమె వయస్సు 18 ఏళ్లు మాత్రమే, ఆమె జీవిత కాలంలో ఏ మొత్తం 52 పాఠశాలలను ప్రారంభించారు, అయితే ఈ క్రమంలో అనేక దాడులకు అవమానాలను ఎదుర్కొనడమే కాక అద్దెనిమిది వందల నలభై తొమ్మిదిలో పూలే సావిత్రిబాయి దంపతులు గృహ బహిష్కరణకు గురి అయినారు, సామాజిక విప్లవకారిణిగా ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల పేరున మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది లింగ సమస్యలకు తోడుగా కుల పితృస్వామ్య వ్యవస్థల అణిచివేతకు అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఆ సమస్త కృషి చేసింది, కుల వ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించటానికి 1873లో తన భర్త మహాత్మ పూలేతో కలిసి సత్యశోధకు ప్రారంభించి బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతీసహగమనానికి వ్యతిరేకంగా వెతంతువు పునర్వివాళ్ళ కొరకు అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు, గర్భవతులైన వారికి పురుగులు పోసి వారి కళ్ళల్లో వెలుగు చూశారు అలా పురుడు పోసుకొని తన వద్ద వదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు, యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేశారు, వితంతువులకు శిరోమండలం చేయడానికి తీవ్రంగా ఖండించి క్షురకులను చైతన్యపరిచి వితంతువులకు శిరోమండనం చేయబోమంటూ క్షురాకుల చేత 1860లో సమ్మె చేయించారు సెప్టెంబర్ 24న సత్యశోధకు అనే సామాజిక ఆధ్యాత్మిక సంస్థలు ప్రారంభించి ఉద్యమాన్ని నడిపారు ఈ సత్యశోధక్ సమాజ్ విభాగము సావిత్రిబాయి నేతృత్వంలో నడిచేది, వివాహాలు వంటి శుభకార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సమస్త ప్రారంభించింది 1873 డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక



యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యశోధకు ఆధ్వర్యంలో సావిత్రిబాయి వివాహం జరిపించారు 1868 నుంచి సావిత్రిబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు, 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడి నప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యము కరువు వాత పడిన కుటుంబాలలోని అనాధ బాలలను దాదాపు 200 మందిని అక్కున చేర్చుకున్నారు తమ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్రారంభించారు సావిత్రిబాయి సంఘసంస్కర్తపై కాక రచయిత్రిగా పేరుగాంచారు, ఆమె తన కవిత సంపుటి కావ్య పూలేను మరో కవిత సంపుటి పావన కాశీ శుభోదయం 1891లో ప్రచురించారు ఆమె ఉపన్యాసాలలో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి, జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయి కూడా దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానె స్వయంగా నిప్పు పెట్టి కొత్త సాంప్రదాయానికి తెర లేపారు, భారత దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే పూలే మరణాంతరము సత్యశోధకు బాధ్యతను స్వీకరించి నడిపించారు 1897లో ప్లేగ్ వ్యాధి పూణే నగరాన్ని వనికించింది, నగరమంతా ఎడారిగా మారింది జనమంతా దగ్గరలోనే అడవుల్లోకి పారిపోయారు అయినా సావిత్రిబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు, 1876 97లో సంభవించిన తీవ్ర కరువు ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని వదలా కుతలం చేశాయి ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతంలోని దళితులు పేదలకు జోల పట్టి విరాళాలు సేకరించి అందించారు ప్లేగు వ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు 1891 దశంలో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం బయట శిబిరాలు నిర్వహించారు దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2000 మంది పిల్లలకు భోజనం పెట్టించారు ఇలాంటి కులానికి చెందిన దళిత చిన్నపిల్ల వేసుకొని చికిత్స చేసి కాపాడారు చివరకు మరణించారు, ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ హత్యక్రియలు జరిపించాడు సావిత్రిబాయి జయంతిని భారతదేశం మహిళా ఉపాధ్యాయుల ఉత్సవముగా జరుపుకుంటారు 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాప్ ను విడుదల చేసింది పూలే విశ్వవిద్యాలయాని కి సావిత్రిబాయి పూలే పేరు పెట్టారు,

**ఆనంద అనుదీప్ జర్నలిస్ట్**
**నిజం చెబుతాం మేడ్చల్ జిల్లా ప్రతినిధి,**

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



నెరేడుచెర్ల జనవరి 3 నిజం చెపుతాం న్యూస్:సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు ఈరోజు సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం ఒక పండుగగా ప్రకటించిన సందర్భంగా నేరేడుచర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు నేరేడుచర్ల మండలంలోని ఏడూరి మహిళా ఉపాధ్యాయులకు క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగినది ఈ సన్మాన కార్యక్రమం ఉద్దేశిస్తూ జీలకర్ర రామస్వామి జూన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్త రచయిత భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సమాజంలో మహిళలకు విద్య ద్వారానే విముక్తి కలుగుతుందని చేపట్టిన సంస్కరణలకు ఈరోజు వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులకు క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. సన్మాన గ్రహీతలు జి శ్రీదేవి ఎన్ నాగజ్యోతి ఎం సంధ్య ఉమాదేవి పి పద్మజ రజియా సుల్తానా జి కవిత లకు సన్మానం చేయడం జరిగింది. సన్మానం పొందిన మహిళ ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేరేడుచర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని సందర్భంగా మహిళలకు సన్మానం చేయడం ఆశించదగ్గ విషయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మండల విద్యాధికారి బి సత్యనారాయణ రెడ్డి డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు వై వై సత్యనారాయణ రెడ్డి ఎం జె ఎఫ్ లయన్ కట్ట శ్రీనివాస్ రెడ్డి పూర్వ అధ్యక్షులు కే శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చిత్ర విశ్వనాథ్ కోటేశ్వరరావు ఎం వెంకట్రెడ్డి వీ లక్ష్మారెడ్డి రాపోలు నవీన్ నాగార్జున ఉపాధ్యాయులు రమేష్ కట్టా మాధవి నాగవాణి స్రవంతి వారు పాల్గొన్నారు

# గంజాయి విక్రయిస్తున్న ఎనిమిది మంది నిందితులు అరెస్ట్



కోదాడ,జనవరి 03(నిజం చెబుతాం కోదాడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ. మునగాల నరసింహపురం గ్రామ శివారులో గల మిడ్ ల్యాండ్ హోటల్ వెనుక గల వెంచర్ వద్ద మరియు అలాగే శ్రీకృష్ణ హోమ్స్ వెంచర్ వద్ద గంజాయి విక్రయిస్తున్న 9 మంది నిందితులను పట్టుకొని వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయి సుమారు వాటి విలువ 20వేల రూపాయలు, అలాగే 4 ద్విచక్ర వాహనాలు , 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని 9 మందిపై కేసు నమోదు చేయగా ఒకడు పరారీలో ఉండడంతో ఈ (8 ) మందిని కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసును చేదించిన స్పెషల్ టాస్క్ లో మునగాల సీఐ రామకృష్ణ, మునగాల ఎస్సై ప్రవీణ్ మరియు పోలీస్ సిబ్బంది లను కోదాడ డి ఎస్పీ. శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



నెరేడుచెర్ల జనవరి 3 నిజం చెపుతాం న్యూస్:అక్షరానికి నడకలు నేర్చిన టి ఆది గురువులు సావిత్రిబాయి పూలే ని సోషల్ జస్టిన్ సంస్థల అద్వర్యంలో ఘ నంగా నిర్వహించారు.అంటరాని ప్రఖ్యలకు అక్షర ఆయుధాన్ని అందించి కాగిలూల పై కత్తులునూరి అసమాన ల క్ష్మి వ్య ర ం షా్య ధి కా న్ని దిక్కరించిననిండిన ఆది గురువులకు అజరామర నివాళి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమురి మల్లయ్య అన్నారు. ఈ కార్యక్ర మంలో సోషల్ జస్టిస్ అధ్యక్షులు జెమిని ,నాయకులు న యడవెళ్ళి చంద్రయ్య, ముగుడు ఉపేంద,రాముగౌడ్, పొదిల వెంకటౌష్, మహౌష్, మాచ్చచింటు తదితరులు ఉన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ జనవరి 3 ( నిజం చెపుతాం):లింగాల ఘనపూర్, వనపర్తి గ్రామలకు రైతు సంఘాలకు నాబార్డ్ ద్వారా మంజూరైన వ్యవసాయ డ్రోన్ లను మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ప్రారంభించారు అనంతరం కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపురం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 11 లక్షల 43 వేల విలువ గల చెక్కులను, 87 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ 87లక్షల 10 వేల 92 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే యాసంగి పంటకు గోదావరి జలాలను అందిస్తామని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి రైతులు రెండు పంటలు పండించుకునే విధంగా సాగునీటిని అందిస్తామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 10వ తేది లోపు లింగాల ఘనపూర్ చెరువు మత్తడి పోసే విధంగా ఏర్పాట్లు చేసి రెండో పంటకు నీరు అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా కూడా సంక్షేమ పథకాలను ఏ పరిస్థితుల్లోనూ ఆపడం లేదన్నారు. అలాగే ఒకప్పుడు సరైన సాగునీటి వసతులు లేక రైతులు వలస వెళ్తున్న ప్రాంతం ఈ మండలం అని, కానీ ఇప్పుడు పంటలు సమృద్ధిగా పండుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు గాను సంవత్సరంలోపు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. ఆశ్వరావుపల్లి కుడి కాలువ పనులను జనవరి 8వ తేది లోగా పనులను పూర్తిచేసి, యాసంగి పంటకు సంక్రాంతికి రైతుల సాగు భూములకు నీరు అందిస్తామని వివరించారు. చివరి సాగు భూములకు నీరు అందేలా కృషి చేయాలని, మండలంలోని ప్రతి కుంటను, కాలువను నింపాలని, అందుకోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ ఏడాది యాసంగి పంటకు రైతు భరోసా అందిస్తామని అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి గారు ప్రకటించారన్నారు. రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం కొండలకు, గుట్టలకు, రాళ్లకు, వ్యవసాయం చేయని భూములకు, వ్యవసాయం చేయని వారికి భూములు అమ్ముకున్న వారికి రైతు భరోసాను అందించిందని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి పాలనలో ఎకరానికి 7500 చొప్పున రైతు పండించే ప్రతి ఎకరానికి రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని స్పష్టం చేశారు. ఈ మండలాన్ని



వ్యవసాయంలో మరింత అభివృద్ధి చేసే దిశగా అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆర్డీవో, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఏఎంసీ వైస్ చైర్మన్, తహసీల్దార్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెట్టిచాకిరీ నిర్మూలన సమాజ బాధ్యత...

## - పిల్లల బాల్యాన్ని చిదిమేసే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు,, సీపీ సుధీర్ బాబు ఐపీఎస్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 (నిజం చెబుతాం)సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ పదకొండవ సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, సమాజంలో బాలకార్మిక వ్యవస్థ ఒక వ్యాధిలాగా మారిందని, అది ఎంతోమంది అమాయక పిల్లల బాల్యాన్ని నాశనం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానంగా తల్లిదండ్రుల పేదరికం వల్ల పిల్లలు వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పేదరికం మూలంగా వెట్టిచాకిరీ కోరల్లో చిక్కుకునే పిల్లలు కొన్నిసార్లు బాల నేరస్తులుగా మారే ప్రమాదం ఉందని, సంఘ విద్రోహక శక్తులు చిన్న పిల్లలను నేరాలకు ఉపయోగించుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా, తమ పిల్లలను మాత్రం వెట్టి చాకిరీ కూపంలోకి నెట్టకూడదని, పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఉచితంగా ఎన్నో కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెట్టి చాకిరీ నిర్మూలనలో ప్రజా భాగస్వామ్యం ఉండాలని, ప్రజలు కూడా దాన్ని తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా మీద ఉక్కు పాదం మోపుతున్నామని, ప్రత్యేక బృందాల ద్వారా ఎంతో మందిని రక్షించామని, కేసులు నమోదు చేశామని తెలిపారు. ఒడిషా, బీహార్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఇటుక బట్టి కార్మికుల పిల్లలు విద్యకు దూరం కాకూడదు అని వారి నివాస ప్రాంతం లోనే వర్క్ సైట్ పాఠశాలలను నడుపుతున్న విషయం గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, యాదాద్రి సిడబ్ల్యుసి చైర్ పర్సన్ జయశ్రీ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రసాద్, బచ్ పన్ బచావో ఆందోళన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు ఇతర రాచకొండ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేర పరిశోధన, విచారణలో అధికారులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

## - సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 3 (నిజం చెబుతాం)ఈ నూతన సంవత్సరంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల శాతం తగ్గింపుకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలలో భాగంగా కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ పరిధిలోని డీసీపీలు, ఏడీసీపీలు ఇతర అన్ని స్థాయిల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేర పరిశోధనలో ఉపయోగిస్తున్న పలు రకాల టెక్నాలజీ పద్ధతులను క్షేత్రస్థాయి సిబ్బందికి విధి నిర్వహణ మరింత సులభతరం అయ్యేందుకు ఉపయోగపడే నూతన టెక్నాలజీ గురించి కమిషనర్ చర్చించారు. నేర పరిశోధనలో విచారణలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అందుబాటులోకి వస్తున్న నూతన విచారణ విధానాలను అవలంబించాలని అధికారులకు కమిషనర్ సూచించారు. రాచకొండ పరిధిలోని అన్ని విభాగాల పోలీసు సిబ్బంది నేర విచారణలో నూతన సాంకేతిక వినియోగం పట్ల అవగాహన పెంచుకోవాలని, అందుకోసం ఐటీ సెల్ వారి సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి సైబర్ క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, ఏసిపి సి.సి.ఆర్.బి రమేష్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ పౌండేషన్ టీం



తల్లాడ జనవరి 3(నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా వి ఎం బంజర్ మండలం కుప్పెనగుంట్ల జ్యోతిరావు పూలే కూలియందు ఈరోజు సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర సదర్ జిల్లా నైగం అనే గ్రామంలో 1831 జనవరి మూడవ తారీఖున ఒక రైతు కుటుంబంలో జన్మించినది ఆమె ఆశయం విద్యారంగంలో స్త్రీకి సాధ్యపడే విధంగా తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలికల పాఠశాల ను భారతదేశంలో మొట్టమొదటిగా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే అదేవిధంగా మహిళా ఆకులే మానవ హక్కులను తొలిసారి నిర్ధారించిన వ్యక్తి సావిత్రిబాయి పూలే కుల వ్యవస్థ లేదని చెప్పినా వ్యక్తి సావిత్రిబాయి పూలే సావిత్రిబాయి పూలే ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్న సమయంలో 1849లో గృహ బహిష్కరణ చేయడం జరిగినది ఇలాంటి ఎన్ని ఆటుపోటులు వచ్చినా ఎదిరించి నడి చిన వ్యక్తి సావిత్రిబాయి పూలే ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నవి 1852లో మహిళ సేవ మండల పేరు మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది ఇలా మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఇంకా చేయాలని తెలుపుతూ మీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న ఏసు

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



బోనకల్, జనవరి 3. నిజం చెపుతాం బోనకల్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ పూన్నం చందర్ , ఎంపీడీవో రమాదేవి , మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఆర్ ఐ లక్ష్మణ్. సావిత్రిబాయి పూలే జయంతిని ఉద్దేశించి, మాట్లాడుతూ 1849లో ఆమెను గృహ బహిష్కరణ చేయడం జరిగింది. ఇలాంటి ఎన్నో ఆటుపోటులను ఎదిరించి నడిచిన వ్యక్తి సావిత్రిబాయి పూలే, 1852లో మహిళా సేవ మండల పేరు మీద మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది, ఇలా మంచి కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి సాయిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు జరుపుకోవటంతో సంతోషకరమని మాట్లాడడం జరిగింది, మహిళా ఉపాధ్యాయులకు జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,విద్యార్థులతో సాంస్కృతి కార్యక్రమాలు చాలా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# జిసిసి కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి

## - రిటైర్డ్ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర్లు



భద్రాచలం జనవరి 3 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంగత రెండు రోజులుగా జి సి సి సివిల్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మెను అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిసిసి కార్మికులు తమ లోడింగ్ అన్లోడింగ్ రేట్ల సాధన కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనదని తక్షణమే ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి గతంలో చేసిన ఒప్పందం ప్రకారం రేట్లు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలకులు మారిన కార్మికుల బతుకులు మారడం లేదని సమస్యల పరిష్కారానికి పోరాటం ఒక్కటే మార్గమని అన్నారు. జిసిసి హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతోందని వారు చేసే పోరాటంలో ప్రత్యక్షంగా భాగస్వామి అవుతామని ఆయన పేర్కొన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఫ్రెండ్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు ఐలయ్య, ఎస్ రాజబాబు, కేఎస్ఎల్వీ ప్రసాద్, ఐ వి సత్యనారాయణ, బి రాజు, చుక్కా రాంబాబు, మురలీకృష్ణ సిఐటియు పట్టణ నాయకులు గద్దం స్వామి, ఎస్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు సమ్మె లో భాగంగా దీక్షలో ప్రసాద్ లోకేష్, ముత్తయ్య, రామారావు, పాండు, మోహన్ శ్రీను, తదితరులు కూర్చున్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

## - ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారె.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ:జనవరి 03 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంతొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడవ తారీఖు మహిళా ఉపాధ్యాయదినోత్సవంగా ప్రకటించిన సందర్భంలో ములకలపల్లి మండలకేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బనగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయదినోత్సవంగా కేటాయించినందుకు ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.సావిత్రిబాయి పూలే విద్య ద్వారా సమాజానికి అందించిన సేవలు కొనియాడారు.అనంతరం మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామన్నారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తామని, అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సింగరేణి కొత్తగూడెం ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం కోసం కృషి చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి.. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ...జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం రోజున ఈ వేడుక ప్రారంభమవుతుందని తెలిపారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది , ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది, బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్, జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ , ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు...



భద్రాచలం జనవరి 3 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చిన్నవయసులోనే వివాహం చేసుకొని భర్త ప్రోత్సాహంతో విద్యను అభ్యసించారని అన్నారు. తాను చదువుకున్న విద్యను అందరికీ అందాలన్నలక్ష్యంతో సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి బాలికలకు మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించాలని గుర్తు చేశారు. ఎంతోమంది మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వివక్షత గురి కాకుండా నిలబడేలాగా ప్రోత్సహించారని ఈ సందర్భంగా వారు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహించడం గర్వకారణమని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు విద్యారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు అనంతరం పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయినిక్షత్రియ నాగమణి ని శాలువతోసత్కరించిఅభినందించారు 30 ఏళ్లుగా లిటిల్ లవర్స్ విద్య సంస్థలో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మం లో "భారీ ర్యాలీ

## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




భద్రాచలం జనవరి 3 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఖమ్మం సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అత్యద్భుతమైన మహా ప్రదర్శన తో పాటుగా ర్యాలీ జరిగినదితెలంగాణ తల్లితో, డప్పులతో, కోలాటాలతో, బతకమ్మలతో, నీటి బిందెలతో ఖమ్మం జడ్పీ సెంటర్ నుంచి మయూరి సెంటర్ వరకు, మయూరి సెంటర్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీగా వచ్చి అద్భుతమైన ప్రదర్శన చేసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా మహాద్భుతమైన ప్రదర్శన తో భారీ ర్యాలీ చేయడం జరిగిందిఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద కోలాటాలతో ,బతకమ్మలతో, డప్పులతో, నీటి బిందెలతో మహిళలు అద్భుతమైన కళా నృత్యాలు చేసి ఖమ్మం పట్టణ ప్రజలను ఆకర్షించే విధంగా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రదర్శన చేయడం చాలా గర్వముగా ఉన్నది తెలంగాణ సంస్కృతి, ఆచార సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మలు, కోలాటాలు వాటిని అద్భుతంగా ప్రదర్శించి తెలంగాణ ప్రజలతో పాటు, యావత్తు భారతదేశముతో పాటు, ప్రపంచ దేశాలలో ఉన్న తెలుగు వారికి అంకితం చేస్తున్నాము అనే ఫౌండర్ అండ్.చైర్మన్.నరాలసత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలోషేక్ చాందిభి , రాయల సంధ్య, రణబోతుల ఉమా, దిరిషాల ఉమా, మహేశ్వర పు మాధవి, సున్నం దీప్తి, దుగ్గిరాల కోటీశ్వరి, రేణుక, కల్వకుంట్ల శాంతి, సిహెచ్ నాగమణి, షేక్ సోనీ, ఊటుకూరు సింధు, నాగమణి, సుజాత, స్వరూప, వరలక్ష్మి, కవిత, రమా దేవి, సంగీత, జ్యోతి, శ్రీలక్ష్మి, రమాదేవి, సత్యవతి, రత్తమ్మ, ఈశ్వరమ్మ మొత్తం 162మంది సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు పాల్గొని ఘన విజయం అయ్యేటట్లు చేసినారు.

# సారపాక లో వాహన తనిఖీలు చేపట్టిన ఎస్సై రాజేష్

## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డి.ఎస్.పి.సతీష్ కుమార్ సీ.ఐ. వినయ్ కుమార్ సారథ్యంలో



భద్రాచలం జనవరి 3 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:బూర్గంపాడుమండలంసారపాక పల్లె ప్రకృతి వనం వద్ద వాహన తనిఖీలు నిర్వహించిన బూర్గంపాడు ఎస్సై రాజేష్ వాహనదారులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు ఎస్ఐ రాజేష్ వాహనాలపై ఉన్న పెండింగ్ చలనాలు కట్టాలని మద్యం సేవించి వాహనాలను నడపవద్దని సూచించారు మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ఏదైనా జరగాలని ప్రమాదం జరిగినట్లయితే మీ కోసం ఎదురుచూసే మీ కుటుంబ సభ్యులకు తీరని లోటు ఏర్పడుతుందని అందుగ్గాను మీ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని మీ వాహనాలను జాగ్రత్తగా నడపాలని, కోరారు అదేవిధంగా యువత, వాహనాలు అతివేగంగా నడపడం వల్ల ఇటీవల కాలంలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని యువత వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఇకనైనా యువత వారి తల్లి,దండ్రులను కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహన వేగాన్ని తగ్గించి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మీ పయనం ఉండాలని యువతకు సూచించారుప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని కోరారు వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా మీ ద్విచక్ర వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి తెలియజేశారు ముఖ్యంగా యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచి ఆలోచనతో మీ తల్లిదండ్రుల మాటలను పెడచెవు పెట్టకుండా శ్రద్ధగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మీ తల్లిదండ్రుల కలలను నెరవేర్చేలా మీ ఆలోచనలు కొనసాగాలని సూచించారు ముఖ్యంగా వాహనదారులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని కోరారు పిల్లలు అడిగారని మీరు ఇవ్వడం వల్ల వారికి వచ్చి రాని డ్రైవింగ్ తో వాహనాలు నడుపుట చేత రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కావున మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు,వానదారులకు సూచించారు ఎస్ఐ రాజేష్.. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామయ్య సేవలో నృసింహ సేవావాహిని...

## - రాములోరికి పట్టువస్త్రాలు సమర్పించిన శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి



భద్రాచలం జనవరి 3 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:దుమ్ముగూడెం:మండలపరిధి లోగల పర్ణశాల శ్రీసీతారామ చంద్ర స్వామివారికిజరుగుతున్నఅధ్యయనోత్సవాలలో భాగంగా నృసింహ అవతారాన్ని పురస్కరించుకొని నృసింహ ఉపాసకులుశ్రీనృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆలయ మర్యాదలతో రామయ్యకు లాంచనాలను అందించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూనృసింహ అవతారం లో భాగంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించామని ఎన్ని జన్మలపుణ్య ఫలమో నిజంగా రామయ్య సేవలో తరించడమని అన్నారు.లాంచనాలను అందించిన చైతన్యస్వామికి అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు.పురవీధులలో ఊరేగింపు చివరి వరకు నృసింహ సేవా వాహిని బృందం భక్తులకు సేవలందించారు. బాణాసంచాతో పురవీధులు మిరమిట్లు గొలిపేలా సంస్థ సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఇంచార్జ్ అనిల్,నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి సంస్థ సభ్యులు కోలాటం భజన బృందాల సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.జమాన్యంపై చర్యలు తీసుకోవాలి...

## - ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు)

భద్రాచలం జనవరి 3 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు)ఆధ్వర్యంలో సి.ఎం.ఆర్.విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీ.ఎం.ఆర్. విద్యాసంస్థల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూమేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి కండ్ల కోయలోని సీ.ఎం.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్ విద్యార్థినుల బాత్రూంలో వీడియోలు రికార్డ్ చేయడానికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి టి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తున్నది.విద్యార్థినీల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థినిలకు రక్షణ కల్పించకుండా సి.ఎం.ఆర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల బాధ్యత రాహిత్యంగ వ్యవహరించింది. హాస్టల్లో ఇంత జరుగుతు ఉంటే కళాశాల యాజమాన్యం దీనిపై స్పందించకుండా మీరు మాట్లాడితే ఈ




వీడియోలు బయటికి వస్తాయని బ్లాక్ మెయిల్ చేయడం అంటే విద్యార్థినిల పట్ల సీ.ఎం.ఆర్ యాజమాన్యం వ్యవహరించిన తీరును చాలా తీవ్ర గర్హనీయం. రాష్ట్ర ప్రభుత్వం సి.ఎం.ఆర్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలి. మల్లారెడ్డి విద్యాసంస్థల్లో ఎన్ని అక్రమాలు జరిగిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం అనేది దుర్మార్గం. కళాశాలలో ఉన్న హాస్టల్ కు మున్సిపల్ అనుమతి ఉందా లేదా ప్రభుత్వం తెరపాలి. ఒక కమిటీ వేసి నిబంధనలు విరుద్ధంగా ఉన్న సీ.ఎం.ఆర్.విద్యాసంస్థలు మొత్తం సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తాం జరిగింది అని తెలియజేస్తున్నాంఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కె సింధు నాయకులు కె.భారతి.పవన్ సాయి. మౌనిక. బి.అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నినాదం కాదు.ఒక జీవన విధానం - ఎంవిఐ లు భీంసింగ్,ఫరూక్



## - మద్యం సేవించి వాహనాలు నడపొద్దు
## - డ్రైవర్లు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి03(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా36వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను రవాణా శాఖ పాల్వంచ, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డ్రైవర్లు,ఒనర్లలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు భీంసింగ్,ఫరూక్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు.డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు..మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు.అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు.మనం ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు..అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు..వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో గూడ్స్ వెహికిల్ ఒనర్స్ అధ్యక్షులు వెంకట్ డ్రైవర్లు,ఓనర్లు రవాణా శాఖ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు..

# నెహ్రూ కప్ లో సెమీ ఫైనల్స్ కి చేరిన కే ఎన్ ఆర్ లెవెన్, వైఎంసిసి జట్లు

భద్రాచలం జనవరి 3 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి జ్ఞాపకార్థం, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నడుస్తున్న నెహ్రు కప్ ప్రైజ్ మనీ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం నాడు జరిగిన పోటీలలో ఇల్లందు వైఎంసీసీ జట్టు, కే ఎన్ ఆర్, భద్రాచలం జట్లు సెమీఫైనల్ కు చేరుకున్నాయి. శుక్రవారం నాడు ఉదయం జరిగిన మ్యాచ్ లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కుంట లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 108 పరుగులు సాధించారు. ఈ జట్టులోని చైతన్య 34 పరుగులు,వెంకట్ 23 పరుగులు చేశారు. 109 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కే ఎన్ ఆర్ భద్రాచలం జట్టు 11 ఓవర్లలో 109 పరుగులు సాధించి విజయం సాధించి సెమీఫైనల్ లో అడుగు పెట్టారు. ఈ జట్టులోని భరత్ 42 పరుగులు, ఆర్యన్ 36 పరుగులు, రాజు 16 పరుగులు సాధించారు. పండు మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యారు. ఈ మ్యాన్ ఆఫ్ ది



మ్యాచ్ అవార్డును ఆర్ కే షాపింగ్ మాల్ అధినేత దొడ్డిపట్ల కోటేశ్వరరావు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో వైఎంసిసి ఇల్లందు జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేశారు. నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగుల భారీ స్కోర్ సాధించారు. 165 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన న్యూ స్టార్ కొత్తగూడెం జట్టు 156 పరుగులు సాధించి ఓటమి పాలయ్యారు. వైఎంసిసి జట్టులోని సాయి కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డునుతాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ నూతన డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 03(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంస్థానిక లారీ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య సమక్షంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించి అందరికి నూతన సంవత్సరం,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లారీ యజమానులందరికి సింగరేణి యాజమాన్యం ద్వారా ఎక్కువగా లోడింగ్ కల్పించేందుకు నా వంతు ప్రయత్నంగా సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తానని హామీ ఇచ్చారు.లారీ యజమానులు అధైర్య పడవద్దని మీకు ఏ సమస్యలున్నా నా కార్యాలయం తలుపు తడితే ముందుండి మీ సమస్యల పరిష్కారించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం నూతన డైరీని లారీ యజమానులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పెద్దలు సరెడ్డి పుల్లారెడ్డి,కార్యదర్శి దుగ్యాల సుధాకర్, మహిళా సమాఖ్య నాయకురాలు మున్నాలక్ష్మి కుమారి ,ముఠా కార్మిక సంఘం నాయకులు రాజబాబు ,గుమస్తాల సంఘం నాయకులు తోట రమేష్,కృష్ణ మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు బోజేడ్ల రవి,సరెడ్డి రాఘవ రెడ్డి,ట్రాన్స్పోర్ట్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సూరం శేఖర్ రెడ్డి,ప్రసాద్,లారీ యజమానులు, డ్రైవర్లు, హెల్పర్లు,గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ప్రాంత అభివృదిలో సింగరేణి ధీ కీలక పాత్ర

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
## - ఓసి విస్తరణకు గ్రామస్తులు సింగరేణికి తమవంతు సహకారం అందించాలి
## - జీఎం దుర్గం రామ్ చందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:జనవరి 03(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులతో మణుగూరు ప్రాంత అభివృద్ధిలో భాగంగా శుక్రవారం నాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అధ్యక్షతన మణుగూరు పరిసర ప్రభావిత గ్రామాలు,చిన్నరావి గూడెం, తిర్లాపురం, బెస్తగూడెం, రామానుజవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల అవసరార్థం సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక జీఎం కార్యాలయం ప్రాంగణంలో ఉచితంగా కుర్చీలు బెంచీలు, బీరువాలు, అన్నం ప్లేట్లు ఆఫీసు ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగరేణి మణుగూరు ప్రాంతంలో ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషదాయకమని, సింగరేణి రాకముందు గతంలో ఇక్కడ కొన్ని కుటుంబాలు మాత్రమే నివాసం ఉండేవని సరైన రహదారులు కూడా లేవని మట్టి రోడ్లు, గుంటలు ఉండేవని అన్నారు.ఇప్పుడు మణుగూరు ఒక పెద్ద పట్టణంగా పారిశ్రామిక ప్రాంతంగా మారింది అంటే దానికి ప్రధాన కారణం సింగరేణి సంస్థ అని అన్నారు.మణుగూరు ఏరియా అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషించింది అనడంలో ఇలాంటి అతిశక్తి లేదని సింగరేణి సంస్థ ఎక్కడ ఉంటే ఆ ప్రాంతం పరిసరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు.అందుకే సింగరేణి యాజమాన్యం ద్వారా ఎలాంటి ప్రతిపాదనలు వచ్చిన ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.బిటిపిఎస్ ఇక్కడ నిర్మాణం అయిందంటే దానికి సింగరేణి సంస్థ కారణమని ఇక్కడ లభించే బొగ్గు, గోదావరి అందుబాటులో ఉండి రవాణా ఖర్చు కూడా తగ్గి సౌలభ్యం ఉంది కావున బిటిపిఎస్ నిర్మాణ విషయమై 2014లోనే అసెంబ్లీలో ప్రస్తావించి ఆమోదముద్ర పడింది కృషి చేశానని తెలిపారు.అశ్వాపురంలో భారజల కర్మాగారం సారపాక్కులు ఐటిసి





పేపర్ బోట్ మొదలగు పరిశ్రమల స్థాపనకు సింగరేణి సంస్థని మూల కారణం అన్నారు.సింగరేణి ఎంతగా విస్తరిస్తే పరిసర ప్రాంత గ్రామాలు ప్రాజెక్టు గ్రామాలు అంతగా ఉపయోగం పొందుతాయని అనడానికి సింగరేణి యాజమాన్యం పరిసర గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు, విద్యకు ప్రాధాన్యతీస్తూ లక్షలాది రూపాయలు విచిస్తూ గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఉచితంగా కుర్చీలు బీరువాలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా గత దశాబ్ద కాలం నందు సుమారు 16 కోట్ల రూపాయలతో మణుగూరు పట్టణం పరిసర గ్రామాల్లో రోడ్లు కమిటీ హాలు సీసీ కెమెరాలు మురుగు కాలువలు మణుగూరు మెయిన్ రోడ్ లో సెంట్రల్ లైటింగ్ డిగ్రీ కాలేజీలు అదనపు గదులు నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు.ఇది విధంగా సింగరేణి గనుల ద్వారా, బొగ్గు రవాణా ద్వారా ఈ ప్రాంతంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని దాని నియంత్రకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన డిజిటల్ లైబ్రరీ, గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాలను గ్రూప్ వన్, గ్రూప్ టు, ఆర్ఆర్ బి, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షలకు నిరుద్యోగ యువతకు అవసరమైన కోచింగ్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు.మణుగూరు ఓసి విస్తరణకు అవసరమైన భూసేకరణకు తన వంతు కృషి అందిస్తానని అన్నారు. జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ ...మన దేశంలో ఇప్పటివరకు బొగ్గు ఆధారిత విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని ఇతర మార్గాల ద్వారా అనగా సౌర విద్యుత్ పవన విద్యుత్ అను విద్యుత్ మొదలగు వాటి ద్వారా ఉత్పత్తి ఇంకో 30 సంవత్సరాల వరకు కూడా సాంకేతికంగా అభివృద్ధి చెందలేమని అప్పటి వరకు మనం బొగ్గు మీదనే ఆధారపడవలసి ఉన్నదని తెలిపారు.మన దేశ రాష్ట్ర విద్యుత్ అవసరాలు గురించి సింగరేణి సంస్థ తప్పకుండా విద్యుత్ ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని, మణుగూరు ఓసి విస్తరణ వల్ల సింగరేణికి కాకుండా ఇతర పరిశ్రమలు కూడా మేలు జరుగుతుందన్నారు, ఈ విషయంలో గ్రామస్తులు సింగరేణికి తమవంతు సహకారం అందించాలని కోరారు.సింగరేణి యాజమాన్యం బొగ్గు అమ్మకాల ద్వారా వచ్చిన లాభాలు సంస్థ అభివృద్ధి తో పాటు కార్మికుల సంక్షేమానికి, స్థానిక పట్టణాభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ పరిసర గ్రామాల ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజలు ఇబ్బందులు తొలగించుటకు కృషి చేసింది అన్నారు.అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మునుముందు సింగరేణి సంస్థ చేపట్టి అన్ని కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీమతి స్వర్ణ జ్యోతి, చైర్మన్ సి ఎస్ అర్ అండ్ ఎస్ ఓ టు జీఎం శ్యాంసుందర్, పిఓ మణుగూరు ఓసి శ్రీనివాసచారి, ఏజీఎం సివిల్ వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ రమేష్, గుర్తింపు సంఘం ఏఐటియుసి సెక్రెటరీ రాంగోపాల్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, సీఎం ఓ ఏ ఐ ప్రెసిడెంట్ కళ్యాణ్ రామ్,సివిల్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్,ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బచ్చోడు సెంటర్లో ఉన్న 100 కేవి ట్రాన్స్ఫర్ మార్చాలి

## - ఎస్సీ కాలనీలో ఉన్న 11 కె.వి లైన్ త్వరగా మార్చాలి
## - అఖిల పక్ష నాయకులు దయాకర్ జక్కుల యాదగిరి తిమ్మిడి హనుమంతరావు



పాలేరు జనవరి 3 నిజం చెబుతాం న్యూస్,,కూసుమంచి ఏడి కోక్య నాయక్ కి. బచ్చోడు ఏఈ మహేష్ గార్లకు పనులను త్వరగా పూర్తి చేయాలని వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఏ డి ఈ కోక్య నాయక్ వెంటనే స్పందించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని మరియు ఎస్సీ కాలనీలో గతంలో పనిచేసి ఆగిపోయినటువంటి 11 కెవి లైన్ వెంటనే మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని బచ్చోడు విద్యుత్ ఏ ఈ మహేష్ కి వెంటనే పనులు పూర్తి చేయాలని వివరించడం జరిగింది. గ్రామంలో మెయిన్ రోడ్డు కి స్తంభాల మీదికి వీధిలైట్లు కనిపించకుండా చీకటి మయంగా ఉన్న చెట్లని తొలగించాలని ఏడీఈ గారు అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని శంకుస్థాపనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కూడా విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని నిర్ణయించటం జరిగింది.వినతి పత్రం ఇచ్చిన వారిలో అఖిలపక్ష నాయకులు ఆమంచి దయాకర్, జక్కుల యాదగిరి, తిమ్మిడి హనుమంతరావు తదితరులు.

# నాగుల జ్యోతికి జ్యోతిబాపూలే రాష్ట్ర స్థాయి"మహిళా ప్రతిభ"పురస్కారం

## - జ్యోతిబాపూలే తనకెంతో స్ఫూర్తి అవార్డు గ్రహీత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : ,జనవరి 03(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలం, న్యూ పద్మగూడం బీసీ కాలనీకి చెందిన నాగుల జ్యోతికి రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వ, జ్యోతిబాపూలే ఉత్సవ కమిటీ ,బీసీ సంక్షేమ సంఘం హైదరాబాద్ రవీంద్రభారతిలో సంయుక్తంగా నిర్వహించిన జ్యోతిబా పూలే నూట తొంభై నాల్గవ జయంతిని పురస్కరించుకొని అత్యంత ప్రతిష్టాత్మక జ్యోతిబా పూలే రాష్ట్రస్థాయి పురస్కారాన్ని ,అవార్డును రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, తెలంగాణ రాష్ట్ర జ్యోతిబాపూలే ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మణి మంజరి సాగర్ చేతుల మీదుగా జ్యోతి అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మణి మంజరి ,మంజూరు సాగర్ మాట్లాడుతూ పద్మ గూడెం బీసీ కాలనీకి చెందిన నాగుల జ్యోతి సత్యార్థి ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో సామాజిక కార్యకర్తగా బాల్య వివాహాల వ్యతిరేక, బాల కార్మికుల వ్యతిరేక, మహిళలపై వేధింపులకు వ్యతిరేకంగా పలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఎంతగానో కృషి చేస్తునందుకు అభినందించారు.ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచింది నాగుల జ్యోతిభారతదేశ తొలి ఉపాధ్యాయురాలు జ్యోతిబాపూలే తనకెంతో స్ఫూర్తి అని ఆమె జయంతి రోజునే తనకు పురస్కారం లభించడం ఎంతగానో సంతోషాన్ని కలిగించిందని అది కూడా ఎందరో సామాజిక కార్యకర్తలకు కళాకారులకు కలల సౌధం హైదరాబాద్ రవీంద్రభారతిలో అవార్డు అందుకోవటం మరింత గర్వంగా భావిస్తున్నానని ఆమె తన అనుభూతిని వ్యక్తం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.ఈ అవార్డును తన భర్త స్వర్గీయ నాగుల నరేష్ కి అంకితం ఇస్తున్నట్లుగా ఆమె తెలిపారు.తమ సేవలను గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రివర్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి





ప్రత్యేకించి సీతక్కకు,ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, జ్యోతిబా పూలే ఉత్సవ కమిటీకి, తనకు అన్ని విధాలుగా అండతండాలనిపిస్తున్న కైలాష్ ప్రత్యార్థి ఫౌండేషన్ వారికి, సింగరేణి సేవా సమితి వారికి మణుగూరు మండల ప్రజలకు పాత్రికేయులకు, బంధుమిత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.జ్యోతి రాష్ట్ర పురస్కారం అందుకోవటం పట్ల సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా చర్వాణిలో జ్యోతితో మాట్లాడారు. జ్యోతి మణుగూరు ఏరియాలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ “బాలల హక్కులకై కారు చీకట్లను పారద్రోలే వెలుగు జ్యోతి అయి వికసిస్తోందని ఆయన ప్రశంసించారు.

# మండల స్థాయి బిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## - ఎస్సై కాచిపూడి జగదీష్రామ సహాయం అరవింద్ రెడ్డిబెల్లం శ్రీనివాస్



తిరుమలాయపాలెం జనవరి 3 నిజం చెప్పుతం న్యూస్,,ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మండల స్థాయి %దీూ%3 క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు బెల్లం శ్రీనివాస్ రామసహాయం అరవింద్ రెడ్డి మండల ఎస్సై జగదీష్ ముఖ్య అతిథులుగా టోర్నమెంట్ ను ప్రారంభించారు ఓ పక్క రాజకీయ నాయకులతో మండల ప్రజలతో కలిసి మెలిసి నడక సాగిస్తున్న తిరుమలయపాలెం ఎస్సై కాచిపూడి జగదీష్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లయ్య. తిమ్మిడి హనుమంతరావు .టోర్నీ నిర్వాహకులు రవీందర్.వీరబాబు.రంజిత్.వంశీ తదితరులు ఉన్నారు

# రానున్న రోజుల్లో లిథియం మైనింగ్లోకి సింగరేణి....

- రాజస్థాన్ లో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు
- వచ్చే ఏడాది కల్లా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి
- భారత్-ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 03, (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బొగ్గు ఉత్పత్తిలో 136 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ పునరుద్పాదక ఇంధన వనరుల వినియోగంపైన దృష్టి సారించి అందుకు అనుగుణంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్తోందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. ఐఐటీ హైదరాబాద్ లో నిర్వహించిన భారత్-ఆస్ట్రేలియా కీలక ఖనిజాల పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయగా.. మరో 259 మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది నాటికి వీటిని పూర్తి చేయడం ద్వారా నెట్ జీరో ఎనర్జీ కంపెనీగా సింగరేణి గుర్తింపు సాధించనుందన్నారు. రాజస్థాన్లో 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు, రాష్ట్రంలోని జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టులు, జియో థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. బొగ్గు నుంచి అమ్మోనియం నైట్రేట్ తయారీ, బొగ్గు నుంచి మిథనాల్ తయారీ, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థ, మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధనంలో లిథియం పాత్ర కీలకంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యుల సూచనలతో విదేశాల్లో లిథియం మైనింగ్కు గల సాధ్యాసాధ్యాలపైనా అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్లలో తెలంగాణలో ఒక ప్రయోగాత్మక లిథియం ప్రాసెసింగ్ ప్లాంట్ స్థాపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి థర్మల్ ప్లాంట్



నుంచి వెలువడుతున్న బూడిదలో 500 పీపీఎంల పరిమాణంలో అరుదైన ఖనిజాలు ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడైందని, వీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేయించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ ఇంధన రంగంలో సింగరేణిని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతినిమహిళ ఉపాధ్యాయుల దినోత్సవ ప్రకటన హర్షించదగినది



### - ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు జనవరి 3 నిజం చెప్పుతం న్యూస్,,సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహిళఉపాధ్యాయులదినోత్సవం గా ప్రకటిస్తూతెలంగాణ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంహర్షించదగ్గవిషయమని ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్,నాయక్ఒకప్రకటనలోపేర్కొన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నేతృత్వంలోకాంగ్రెస్ ప్రభుత్వంతీస్కున్న ఈ నిర్ణయం అన్ని వర్గాల ప్రజలు స్వాగతించాల్సిన విషయం,సావిత్రి బాయి పూలే మహిళలనుఅక్షరాస్యులను చేయడానికి ఎంతో్రమించారు. ఆమెత్యాగాన్ని, కృషినిగుర్తించడంచాలా సతోషకరమైనవిషయం,గతప్రభుత్వానికిఇలాంటి మంచిఆలోచనలు రాలేదు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ స్వార్థం కోసం మాత్రమే పని చేసింది,కాంగ్రెస్ ప్రభుత్వం బిసి,బడుగు, బలహీన వర్గాలకోసం, గుర్తింపు కోసం పనిచేస్తుందని చెప్పడానికి ఇదే గొప్పఉదాహరణ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు,మహిళ టీచర్లు సావిత్రిభాయి జయంతిని, మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం.. ఎంఇఓ గడ్డం మంజుల..




### - ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

కరకగూడెం, జనవరి 3 (నిజం న్యూస్): సావిత్రిబాయి పూలే పుట్టినరోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం అర్షనీయమని మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఎంఈఓ గడ్డం మంజుల,ప్రభుత్వ వైద్యశాలలో కారం మధు, ఎంపీడీవో కార్యాలయం, ఇన్చార్జ్ ఎంపీడీవో దేవ వరకుమార్ తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగప్రసాద్, సావిత్రిబాయి పూలే పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలా విద్య కోసం జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని, లింగ వివక్ష, కుల అసమానుతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని,మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని అర్పించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు మండల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బిపిఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



### - ఎస్సై కాచిపూడి జగదీష్ రామ సహాయం అరవింద్ రెడ్డి బెల్లం శ్రీనివాస్

తిరుమలాయపాలెం జనవరి 3 నిజం చెప్పుతం న్యూస్,,ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో మండల స్థాయి %దీూా%3 క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు బెల్లం శ్రీనివాస్ రామసహాయం అరవింద్ రెడ్డి మండల ఎసై జగదీష్ ముఖ్య అతిథులుగా టోర్నమెంట్ ను ప్రారంభించారు ఓ పక్క రాజకీయ నాయకులతో మండల ప్రజలతో కలిసి మెలిసి నడక సాగిస్తున్న తిరుమలయపాలెం ఎస్సై కాచిపూడి జగదీష్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మల్లయ్య. తిమ్మిడి హనుమంతరావు .టోర్నీ నిర్వాహకులు రవీందర్.వీరబాబు.రంజిత్.వంశీ తదితరులు ఉన్నారు



## రవీంద్ర పబ్లిక్ స్కూల్లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

### ప్రిన్సిపల్ దొడ్డ రమేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 3 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ బాలికలా విద్య కోసం జీవితాంతం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని, లింగ వివక్ష, కుల అసమానుతలపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని,మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి అణిచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని



అర్పించారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందరూ కలిసి ఆమె ఆశయ సాధనకు కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కొనియాడారు పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయినులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి : కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 3 ( నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది డివిజన్లోని చిలకనగర్ లో పలు సిసి రోడ్ల కు బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్ ల కు అజ్మత్ నగర్ కమ్యూనిటీ హాల్ కొరకు ఇందిరానగర్ నూతన బోర్ కు పైన వివరించిన అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా జిహెచ్ఎంసి మున్సిపల్ మైదానాలలో ఏటువంటి ప్రైవేట్ ఈవెంట్ ఆర్గనైజర్లకు ముఖ్యంగా మద్యంతో కూడిన




కార్యక్రమాలకు మున్సిపల్ గ్రౌండ్స్ లో పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని మున్సిపల్ మైదానాలలో కేవలం స్పోర్ట్స్ కార్యక్రమాలకు తప్ప వేరే కార్యక్రమాలకి పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని కోరడం జరిగింది

## మైనార్టీ స్కూల్లో సావిత్రి బాయి పూలే జయంతి నీ ఘనంగా నిర్వహించారు

హుజూర్ నగర్ జనవరి 3 నిజం చెపుతాం న్యూస్ సావిత్రి బాయి పూలే జయంతీని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగినది... కావున దీనిలో భాగంగా హుజూర్ నగర్ మైనారిటీ బాలికల పాఠశాల %డ% కళాశాల లో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలతో సత్కరించడం జరిగినది ఇందులో ప్రిన్సిపల్ రెహానా బేగం%డ% ఉపాధ్యాయులు పాల్గొన్నారుఇందులో భాగంగా ఉపాధ్యాయులకు సన్మానం మరియు పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అదే విధంగా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది



## సావిత్రి భాయి పూలే గారి 194వ జయంతి శుభాకాంక్షలు పంజాల శ్రవణ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 3 (నిజం చెబుతాం)ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిముళ్ళ బాటలు, ఎదురు దాడులు ఎదుర్కొని తమ జీవితాలను ప్రజల కోసం, అణిచివేతకు గురవుతున్న వారి హక్కుల కోసం అంకితం చేసి, వెలివాడ బ్రతుకుల్లో వెలుగులు నింపిన ఈ దేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి శుభాకాంక్షలు..

## బిజెపి సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుని ఎన్నికల అభిప్రాయ సేకరణ



సంస్థాన్ నారాయణపురం,జనవరి3,(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం మండల స్థాయిలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ నుండి అబ్జర్వర్ గా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్,ఎన్నికల అధికారిగా గుజ్జుల సురేందర్ రెడ్డి,పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీలో మాత్రమే సామాన్య కార్యకర్తకు కూడా అత్యంత ఉన్నతమైన స్థానం లభిస్తుందని,కార్యకర్తలే పార్టీ యొక్క బలమని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు.ఈ సంస్థాగత ఎన్నికలలో గెలిచినవారు పార్టీ కార్యకర్తలందరిని కలుపుకొని పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో దాసోజు బిక్షమా చారి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,భాస్కర నర్సింహా వంగరి రఘు,సాగర్ల లింగయ్య,దాసోజు వెంకటాచారి,నందగిరి జగత్ కుమార్,సంగిశెట్టి లక్ష్మినారాయణ,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్, గొల్లూరి యాదగిరి,ఉష్కాగుల గిరిబాబు గౌడ్,సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,కోడూరు బీరప్ప,ఆంగోతు హతీరామ్ నాయక్,ఏనుగు బుచ్చి రెడ్డి,గూడూరు ఇంద్రసేనా రెడ్డి,కట్కూరి వెంకటేష్,బూస శీను,నర్రి నర్సింహా,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,గూడూరు మంజునాథ్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,సూరపల్లి శివాజీ, చిలువేరు వెంకటేష్,ఆత్కూరి రాములు, ఊడుగు నాగరాజు,సుర్వి సురేష్ గౌడ్,గోధుమగడ్డ జంగారెడ్డి,వంటల గణేష్ యాదవ్,గొల్లూరి సాయి సాగర్,జర్పుల వినోద్ నాయక్,తంగేళ్ల సత్తయ్య,కొర్ర నరేందర్,పార్టీ క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నా

## బహుజనుల చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే

- మహాత్మ జ్యోతిబాపూలే లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు
- విద్యా వ్యాప్తికై ఆజన్మాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే
- తరతరాల చీకటిని తరిమిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే
- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం-
- ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్

చౌటుప్పల్,జనవరి 3(నిజం చెపుతాం):భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా, సమాజ అభివృద్ధి కోసం,సమసమాజ స్థాపన కోసం సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం చారిత్రాత్మకమని,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్ అన్నారు.శుక్రవారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల,కళాశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ ఎన్.సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ.. సామాజిక మార్పుకి, చైతన్యానికి,లింగ సమానత్వానికి విద్యనే ఆయుధమని భావించి,మహిళ వెనుకబాటుకు విద్య లేకపోవటమే కారణమని గ్రహించి విద్యా వ్యాప్తికి ఆజన్మాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. లింగ వివక్ష,కుల అసమానతులపై సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.తరతరాల చీకటిని తరిమి అఖండ అక్షర జ్యోతిని వెలిగించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని విద్యార్థులకు తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్.సుధాకర్,ఏటీపీ అనురాగిణి, పాఠశాల,కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

